శ్రీ

చింతామణి.

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును

సంపుటము ౭ | చెన్నపురి
హేవిళంబి నామసంవత్సర పుష్యమాసము | సంచిక ౭

చింతామణి బహుమానములు

ఈసారి చింతామణిబహుమానములు ధనరూపమునఁగాక పుస్తకరూపమున నుండును పుస్తకములు పూర్ణముగా చింతామణిసంచికలలో ముద్రింపఁబడిన తరువాత మొదటి బహుమానము నందినవారికి 750 పుస్తకములును, రెండవ బహుమానము నందినవారికి 500 పుస్తకములును, బహుమానముగా నియ్యఁబడును బహుమానముల నందఁ బ్రయత్నించువారు వ్రాయవలసిన వచన ప్రబంధము ముద్రితమయినప్పుడు నూఱు పుటలలోపల నిముడునదిగా నుండవలయును ఇట్టి వచన ప్రబంధములను కాగితముయొక్క యొక్క ప్రక్కను మాత్రమే స్ఫుటమయిన విడియక్షరములతో వ్రాసి, 1898 వ సంవత్సరము మెయినెల 15 వ తేది లోపల చెన్నపట్టణము, పరశువాకము, ఆదియప్పమొదలివీధి 4 వ సంఖ్య గృహమున చింతామణి మేనేజరుగారికి చేర్పవలయును గ్రంథకర్తలు తమనామములను గ్రంథములపై వ్రాయక, ప్రథమపత్రముమీఁద నేదోయొకగుఱుతువేసి, తాము వేసిన గుఱుతును తమపేరును గ్రంథనామమును దెలుపుచు వేఱుగ నుత్తరము వ్రాయవలెను పంపఁబడిన గ్రంథములలో హృద్యములైనవి రెండు బహుమానముల నిమిత్తము గ్రహింపఁబడి తక్కిన గ్రంథము లెవరివివారికి మరలఁబంపివేయఁబడును పయిసంవత్సరము వచనప్రబంధములను వ్రాయఁదలంపుగొన్నవారు హిందూదేశచరిత్రములోని యొకకథను హృద్యముగా కల్పనచేసి వ్రాయవలెను చరిత్రములోలేని కల్పితపురుషులును స్త్రీలును కల్పితాంశములును వచ్చినను, చరిత్రాంశములును కాలములును సరియైనవిగా నుండవలెను కథ యీక్రందివారిలో నొకరి కాలములోనిదిగానుండవలెను —

1 కృష్ణదేవరాయలు, 2 మొగలాయి చక్రవర్తులలో నొకరు, 3 మహారాష్ట్ర ప్రభువులలో నొకరు, 4 రాజపుత్రసంస్థాన ప్రభువులలో నొకరు, 5 హైదరాలీ, టిప్పుసుల్తానులు

గ్రంథముయొక్క మూలకథ మనోరంజకముగాను, స్వభావసిద్ధముగాను, సలక్షణమైన సులభశైలికలదిగాను, నీతిబోధకముగాను, ఉండవలెను అర్ధానుస్వార శకటరేఫములను, కరిచపంక్తులను, పాటింపవక్కఱలేదు సంభాషణలలో జాతీయమైన వ్యావహారభాషయుండవచ్చును గ్రంథమునందెచ్చటను మృదుత్వము తప్పిన మోటుమాటలు గాని యశ్లీలములుగాని యుండఁగూడదు మఱియు గ్రంథము వ్రాయువారు తమ గ్రంథములలోని ప్రకరణములను ముద్రింపఁబడినప్పుడు నాలుగు పుటలలోనో యెనిమిది పుటలలోనో యిముడునట్లు వ్రాయవలెను గ్రంథములలోని జనుల యాచారవ్యవహారముల వర్ణనలు నైసర్గికములుగాను వినోదకరములుగాను ఉండవలెను బహుమతుల నిమిత్తము నిర్ధారణము చేయఁబడిన గ్రంథములు రెండును సమగుణవంతములుగానే యుండి రెండును ప్రథమబహుమానమునకే యర్హమయినవిగా కనఁబడిన పక్షమున గ్రంథకర్తల కిరువురకును చెఱి 750 ప్రతులను, రెండును ద్వితీయ బహుమానమునకే యర్హమయినవిగా కనఁబడిన పక్షమున చెఱి 500 ప్రతులను, వారివారి పుస్తకము లియ్యఁబడును

కృతివిమర్శనము

సత్యవిజయము — సత్యవిజయమను పేర అనంతపుర మండలములోని పెనుగొండయందు మొదటితరగతి వైద్యశాలా సహాయులుగానున్న మ-రా-శ్రీ అయ్యన కోట పార్థసారథి శ్రేష్ఠిగారిచే రచియింపఁబడిన శుద్ధాంధ్ర నిర్వచన హరిశ్చంద్రోపాఖ్యానము ప్రీతిపూర్వకముగా మా కార్యస్థానమునకుఁ బంపఁబడినది ఈపద్యకావ్య మచ్చతెలుఁగున హృద్యముగాను రసవంతముగాను రచియింపఁబడినది యందు లోకోక్తు లక్కడక్కడ మిక్కిలిచక్కఁగాఁ బొందుపఱుపఁబడియున్నవి ఈగ్రంథకర్త కులాల వంశసంభూతుఁడు ఈకులమునందు పూర్వము మొల్లయను నామె రామాయణమును పద్యకావ్యమునుగా రచియించెనుగాని పురుషులెవ్వరును గ్రంథరచనచేసినట్టు కానఁబడదు కాఁబట్టి కులాలకులజాతులగు పురుషులలో నితఁడే ప్రథమకవియని చెప్పనొప్పును *గ్రంథరచన కీకవి కదియే ప్రథమప్రయత్నమయినను, రచియింపఁబడినగ్రంథ మచ్చతెనుఁగయినను, కవిత్వము శ్రుతికటువుగానుండక మొత్తముమీఁద శ్రావ్యముగానున్నది ఈగ్రంథశైలి తెలియుటకొక్కపద్యము నిందుదాహరించుచున్నాము —

శా॥ ఆలా యిచ్చెలినీకుఁ? గాదుసుమి, యట్లైనన్ వెలంబిత్తువే?
పోలంజూడఁగఁ దెర్వఁబట్టినను పూవుంబోఁడి నొక్కర్తు లో
జాలింబోకడవెట్టి పట్టి తోఁతవు ల్లంకంపఁగాదోఁచి నేఁ
డాలంచీయెడఁ దెచ్చియమ్మెదవు, నాకా నేర్పుగాఁజెప్పుటల్ ఆ ర

Rajahmundry Town Hall Trust Deed.

బ్రాహ్మణుఁడను, లేటుకందుకూరి సుబ్బరాయుఁడుగారి కుమారుఁడను, ప్రస్తుతము రాజమహేంద్రవరము కాలేజిలో ప్రథమ పండితుఁడను, అయిన కందుకూరి వీరేశలింగ మను నేను

1 శ్రీరాజా కొచ్చెర్లకోట రామచంద్రవేంకట కృష్ణరావుగారు
2 ది ఆనరేబిల్ న్యాపతి సుబ్బరావుపంతులుగారు, B A, & B L
3 నేతి వేంకట సోమయాజులుగారు
4 చిత్రపు వేంకటాచలముగారు, B A, & B L
5 గోపిసెట్టి నారాయణస్వామి నాయుఁడుగారు, B A
6 నాళము పద్మనాభముగారు, B A
7 ఖాజా అహమ్మదుల్లాఖాన్ సాహేబుగారు
8 మంతపూడి కామేశ్వరరావుగారు, B A
9 కొటికలపూడి రామేశ్వరరావుగారు
10 చల్లప్రగడ పాపయ్యగారు
11 శ్రీ రాజా కంచుమర్తి వేంకటసీతారామచంద్రరావుగారు
12 అమెరికన్ లూథరన్ మిషన్ సీనియర్ మిషనెరీ
13 జ్యూబిలీపబ్లిక్ లైబ్రేరీ రీడింగురూము సెక్రటేరీ

అను మిమ్ము ట్రస్టీలనుగా నియమించి, ఆసుపత్రిరోడ్డున దక్షిణ పార్శ్వమునందు నేను స్థలముకొని నాసొంతసొమ్ముతో కట్టించిన టౌన్‌హాలును, దానితోఁ జేరిన స్థలమును, ౧౮౯౭ వ సంవత్సరము డిసెంబరు నెల ౧ వ తేదికి సరియైన హేవిళంబి నామసంవత్సర మార్గశిరశుద్ధ ౮ బుధవారమునాఁడు దినువ నుదాహరింపఁబడిన షరతులప్రకారముగా మీయాజ్ఞవమును వ్యవహారము జరుపుచుండుటకును మీకధికారమిచ్చి యీహద్దులమధ్యస్థమైన స్థలమును దానిలోఁ గట్టింపఁబడిన పురమందిరమును మీస్వాధీనము చేయుచున్నాను -

హద్దులు

మొదటి ప్రతి- (టౌ౯హాలున్న భాగము)

ఉత్తరము—ఆసుపత్రిరోడ్డు

తూర్పు—నాళము కామరాజుగారిచ్చిన స్థలములోఁ గట్టఁబడిన బిల్లియర్డు లైబ్రేరీ రూములు

దక్షిణము—బసవరాజు గవర్రాజుగారు నానిమిత్తము రహిమా౯ బేగువద్ద కొన్న స్థలము

పడమట—పూర్వము రహిమా౯ బేగు క్రిందనుండిన దారికుపయోగించు స్థలము

దామరాజు నాగరాజుగారివద్ద నేను కొన్న యీప్రతి, తూర్పుపడమరలు 27 గజములు, ఉత్తర దక్షిణములు 18 గజములు, వెరసి 486 చదరపుగజములు

రెండవప్రతి

ఉత్తరము—టౌ౯హాలుస్థలము

తూర్పు—నాళమువారియొక్కయు ముత్తంగివారియొక్కయు కాలీస్థలము

దక్షిణము—రహిమా౯ బేగువద్ద నేను కొన్న కాలీస్థలము

పడమట—దారిక్రింద వదలిపెట్టఁబడిన స్థలము

లేటు బసవరాజు గవర్రాజుగారు నాతరఫున టౌ౯హాలునిమిత్తము తమ పేరకొన్నట్టియు, ఆయనభార్య తరువాత నాపేర వ్రాసియిచ్చినట్టియు, ఈప్రతితూర్పు పడమరలు 27 గజములు, ఉత్తర దక్షిణములు 14 గజములు, వెరసి 378 చదరపు గజములు

మూడవప్రతి

ఉత్తరము—బసవరాజు గవర్రాజుగారు నానిమిత్తము కొన్న స్థలము

తూర్పు—ముత్తంగి వారి స్థలము

దక్షిణము—ముత్తంగివారియొక్కయు చాకలివాండ్ర యొక్కయు స్థలము

పడమట—ఖాజీ దాదాసాహేబుగారు మొదలైనవారి కాలీస్థలము

18 గజములపొడవు సర్వస్వతంత్రములతోను, 13 గజములపొడవు కొన్ని షరతులతోను, రహిమా౯ బేగువద్ద నేను కొన్నయీప్రతి తూర్పు పడమరలు 31 గజములు, ఉత్తర దక్షిణములు 18 గజములు, వెరసి 558 చదరపు గజములు

నాల్గవప్రతి

ఉత్తరము—ఆసుపత్రిరోడ్డు

తూర్పు—నాళమువారి స్థలము

దక్షిణము——ముత్తంగివారి స్థలము

పడమట——టౌన్ హాలును స్థలమును

నాళము కామరాజుగారు టౌన్ హాలున కిచ్చినట్టియు, ఇప్పుడు బిల్లియర్డు లైబ్రేరీహాలును కట్టఁబడినట్టియు, ఈప్రతితూర్పు పడమరలు 8 గజములు, ఉత్తర దక్షిణములు 20 గజములు, వెరసి 160 చదరపు గజములు

అయిదవ ప్రతి

ఉత్తరము——ఆసుపత్రి వీధి

తూర్పు——ప్రార్థన సమాజమందిరమును గవర్రాజుగారు కొన్న స్థలమును

దక్షిణము——రహీమాన్ బేగువద్ద నేను కొన్న స్థలము

పడమట——ఖాజీదాదాసాహేబు గారు మొదలైనవారి కాలీస్థలము

మార్గముక్రింద నుపయోగపడెడి యీప్రతి తూర్పు పడమరలు 4 గజములు, ఉత్తరదక్షిణములు 32 గజములు, వెరసి 128 చదరపు గజములు

1 ఈ స్థలములలో మొదటిప్రతిలోను నాలవప్రతిలోను నాస్వంతసొమ్ముతో కట్టించఁబడిన హాలును బిలియర్డు లైబ్రేరీహాలును కలిసి రాజమహేంద్రపుర మందిరము (Rajahmundry Town Hall) అని పిలువఁబడవలెను

2 హాలుకు పడమటివైపున నున్న మెట్లదారియు, దానితోఁజేరి గ్యాలరీలకు వెనుకనున్న గదియు, ఆగదితోఁ జేరిన(మేడమెట్లున్న)వసారాయును, టౌన్ హాలునకును ప్రార్థనసమాజమందిరమునకును ఉమ్మడిగానుండి రెంటిక్రిందను వాడుకలోనుండవలెను

3 ప్రార్థనసమాజ మెప్పుడయినను లేకపోవుట తటస్థించిన పక్షమున, ప్రార్థన సమాజము నిమిత్తము కట్టఁబడి దాని యుపయోగములోనున్న పడమటిభాగమందలి హాలును దానిపైనున్న మేడయును టౌన్ హాలులో భాగముగా నెంచఁబడి దాని యుపయోగము క్రిందనుంచఁబడవలెను అప్పుడు ప్రార్థనసమాజమందిరపుట్రస్టీలలోని పెద్దాడ సాంబశివరావుB A, B L గారును, గోటేటి కనకరాజుB A గారును, ఆటౌన్ హాలు అడిషనల్ట్రస్టీలుగాఁ జేర్చుకొనఁబడవలెను ఒకసారి పోయినతరువాత మరల నెప్పుడయినను ప్రార్థనసమాజమను పేరితోఁగాని బ్రహ్మసమాజమను పేరితోఁగాని (యవతారాదుల యర్చయు విగ్రహారాధనమును లేని) యేకేశ్వరమానసికోపాసనము గల పరిశుద్ధాస్తిక సమాజమేర్పడిన పక్షమున, ఆభాగము మరల దానిక్రింది నుపయోగపడుచుండవలెను

4 సమస్తవిషయములలోను జ్ఞానాభివృద్ధి కలుగుటకును నీతిమతకులాచారముల యందలి మూఢవిశ్వాసములు తొలఁగుటకును నీతి పెంపొందుటకును దుర్నీతి దురాచార

ములు తొలఁగుటకును నీతిమతశాస్త్ర రాజ్యాంగవిషయములలో గుణదోషవిచారము చేయుటకును అనుకూలములైన యుపన్యాసములు ప్రసంగములు వాదములు మొదలైన వానికొఱకును, మహనీయులను సత్కరించుట కొఱకును, దేశాభివృద్ధికిని భాషాభివృద్ధికిని తోడ్పడు కృషికొఱకును, జనులసంతోషమునకును వినోదమునకును జరగెడు యాటపాటలకొఱకును, జనోపయుక్తములైన సమస్తేతరకార్యముల కొఱకును, హిందువు యూరపియను క్రైస్తవుఁడు మహమ్మదీయుఁడు బ్రాహ్మణుఁడు శూద్రుఁడు అనునిట్టి భేదభావములేక యెల్లజాతులవారును సర్వమతములవారును సభలుమొదలైనవి చేసికొనుటకీమందిర ముపయోగపడవలెను

5 దుర్నీతిని ప్రోత్సాహపఱచునట్టిగాని జాతిమతద్వేషములను పురికొల్పునట్టిగాని రాజభక్తిని పోఁగొట్టునట్టిగాని ప్రతిపక్షులను వారిగౌరవాస్పదులను దూషించుటకేర్పడినట్టిగాని సంఘసంస్కారాదుల నిమిత్తము పాటుపడువారిని బహిష్కరించుటకొఱ కుద్దేశింపఁబడునట్టిగాని సభలిందు జరుగఁగూడదు

6 అవతారాదులతో సంబంధించిన యుత్సవములు, భజనలు, విగ్రహపూజలు, వేశ్యల యాటపాటలు, జారిణులవేషములు వేయు నాటకాదులు, సురాపానాదులుగల విందులు, ఇందుజరుపఁగూడదు

7 ఈహాలునందు సత్కార్యములను జేసినవారియొక్కయు సద్వర్తనముగల వారియొక్కయు పటములనుంచవచ్చును మతముతో సంబంధించినట్టిగాని వేఱువిధమైనట్టిగాని బూతుబొమ్మలను దిగంబరరూపములను నిందుపెట్టఁగూడదు

8 ఇక్కడ సంగీతముమొదలైన కళలను విద్యలను ప్రోత్సాహపఱచుటకు సభలుచేయవచ్చును అయినను స్వలాభమునిమిత్త మాడు నాటకాదుల కీ హాలు నియ్యఁగూడదు

9 ఇక్కడకువచ్చి చదువుకొను వారికందఱకు నుపయోగపడుచు జ్యూబిలీ లైబ్రేరీ రీడింగురూము స్థిరముగా టౌనుహాలులోనుంచఁబడుటకు వెనుక నేర్పఱిచిన షరతులను ట్రస్టీలు చెల్లింపవలెను

10 ప్రార్థన సమాజమందిర మేహేతువుచేతనైన ననుకూలపడకయు మఱియొక స్థలముదొరకకయు నిక్కడనే చేయవలెనని కోరినప్పుడు వితంతువివాహములను జరుపుకొనుటకు వివాహాదినమున నీ హాలునియ్యవలెను

11 ప్రార్థనసమాజమనికాని బ్రహ్మసమాజమనికాని వ్యవహరింపఁబడు పరిశుద్ధాస్తిక మతవిశ్వాసముగల ప్రార్థనమందిరములోనుండు సమాజమువారు చేయు విశేషసభలకును సంవత్సరోత్సవమునకును హాలునిచ్చుచుండవలెను ఆదినములలో వేఱు

సభల నిమిత్తమయి యితరులు కోరినపక్షమున హాలు నియ్యఁగూడదు

12 బిల్లియర్డు టేబిలు టౌనుహాలులోనే యుంచఁబడి దాని నిమిత్తమయి కట్టఁబడినగది టేబియున్నంతవఱకు దానికొఱకే యుపయోగించఁబడవలెను

13 ప్రజల యుపయోగార్థముగా రెండుమాసముల కొకసారియైనను తప్పక యిందొక యుపన్యాసము జరగుచుండునట్లు ట్రస్టీలేర్పాటు చేయవలెను

14 వీధివైపుననున్న యావరణకొట్లమీఁదను వచ్చెడియాదాయము నాలవవంతుకు మించకుండ మరమ్మతునిమిత్త మవసరమువచ్చినప్పుడు ప్రార్థన సమాజమందిరపు ట్రస్టీల కిచ్చి తక్కిన మూడుపంతులును టౌనుహాలు మరమ్మతునిమిత్తము ట్రస్టీలుపయోగ పఱుచుచుండవలెను

15 ఈమందిరమునుగాని కొట్లనుగాని దొడ్డినిగాని దీనితోఁజేరిన మఱియే భాగమునుగాని ట్రస్టీలెప్పుడును విక్రయింపఁగూడదు, తాకట్టుపెట్టఁగూడదు, మఱియే విధముగాను అన్యాక్రాంతము చేయఁగూడదు ట్రస్టీలు మందిరమునంతనుగాని కొంత భాగమునుగాని తమసొంత పనులకుపయోగించుకొనఁగూడదు, అట్టిసొంతయుపయోగము నిమిత్తమద్దెకుఁగాని వేఱువిధముగాఁగాని యితరుల కియ్యనుగూడదు ఆవశ్యకములైన మార్పులను అభివృద్ధులను జేయవచ్చును

16 ట్రస్టీలలో నొకక్రైస్తవుఁడును, ఒకమహమ్మదీయుఁడును, ఒకవైశ్యుఁడును, ఒకశూద్రుఁడును, ఎల్లప్పుడునుండవలెను

17 ట్రస్టీలలో నెవ్వరైనను, ఎప్పుడైనను, ట్రస్టీగానుండుట కిష్టము లేని యెడల మానుకొనవచ్చును మరణమువలఁగాని మానుకొనుటవలఁగాని మఱియొకవిధము గాఁగాని ట్రస్టీలలో కాలీలువచ్చినప్పుడు ప్రార్థనసమాజమందిరపు ట్రస్టీలలోని గ్రాడ్యుయేట్లలోనుండి యొకరిని, టౌనుహాలులోనుండు జూబిలీ రీడింగురూము మెంబర్లలోని గ్రాడ్యుయేట్లలోనుండి యొకరిని, ఈప్రకారముగా వంతువరుసను (Alternately)మార్చి మిగిలిన ట్రస్టీలుబ్యాలెట్టు మూలమున కాలీలు పూర్తి చేయుచుం డవలెను కాలీలువచ్చినప్పుడెప్పుడయిన టౌనుహాలు ట్రస్టీలలో మహమ్మదీయుఁడైనను క్రైస్తవుఁడైనను వైశ్యుఁడైనను శూద్రుఁడైనను లేకపోవుట తటస్థించినపక్షమున, ఆయా తరగతులలో గ్రాడ్యుయేట్టు దొరకనియెడల నేతరగతిలో కాలీవచ్చునో యాతరగతి లోని తగు మనుష్యుని ప్రార్థనసమాజమందిరపు ట్రస్టీలలోనుండియు వారిలో లేని యెడల జూబిలీ రీడింగురూము మెంబర్లలోనుండియు వారలోను లేనియెడల నితరుల లోనుండియు గ్రాడ్యుయేట్టు కాని వానినైనను ట్రస్టీగా బ్యాలెట్టుమూలమున తక్కిన ట్రస్టీలేర్పాటుచేయవలెను దేశాభిమానమును పరోపకారచింతయు స్వకృత్యనిర్వహణ

మునందు శ్రద్ధయుంగలవాండన్న విశేషహేతువుచేత గ్రాడ్యుయేట్ కానివాండెవ్వండైన ట్రస్టీగానుండుటకర్హుండనియు, అట్టివానిని ట్రస్టీగానియమించుట గ్రాడ్యుయేట్లు నేర్పఱుచుటకంటె నెక్కువలాభకరముగా నుండుననియు, ట్రస్టీలభిప్రాయపడెడు పక్షమున అతండు ప్రార్థనమందిరపు ట్రస్టీగాని జ్యూబిలీరీడింగురూము మెంబరుగాని యైనను కాకకపోయినను కాలీవచ్చినప్పుడట్టి వానిపేరు నాకుందెలియంజేసి ట్రస్టీలు నా యనుమతిమీఁద నా జీవితకాలములోమాత్ర మట్టివానిని ట్రస్టీగా వేసికొనవచ్చును కాలీలు పూర్తిచేయుటకొఱకు జరిగెడి మీటింగులో గ్రామములోనుండని ట్రస్టీలు ప్రతినిధి (Proxy) మూలమున తమవోటు (Vote) నియ్యవచ్చును ఈ ట్రస్టుదస్తావేజు రిజిస్టరయిన మూడుమాసముల లోపల నిందలి షరతులకు భిన్నములుగాకుండునట్లుగా తమపనిని నెరవేర్చుట కావశ్యకములైన నిబంధనలను ట్రస్టీలు చెయ్యవలెను ట్రస్టీలు సభచేసి కార్యదర్శి (Secretary) నేర్పఱుచుకొనునంతవఱకును చిత్రపు వేంకటాచలముగారిని కార్యదర్శిగా నేర్పఱుచుచున్నాను

18 ఎప్పుడైనను వరుసగా (Continuously) రెండుసంవత్సరముల వఱకును దామచేయవలసిన పనులను వేనినిచేయకయు, ఇందలి షరతులకు విరుద్ధముగా ప్రవర్తించియు, ఆవశ్యకమైనప్పుడు మరమ్మతులు చేయింపకయు, ఉపేక్షచేసిన పక్షమున ట్రస్టీలనుతొలంగించి మందిరమును దమయధీనముచేసికొని పూర్వోక్తములయిన షరతులను చెల్లించుచు పురజనుల యుపయోగము నిమిత్తము ట్రస్టీలుగానుండి వ్యవహరించుటకయి లోకల్‌ఫండు బోర్డువారికిఁగాని రాజమండ్రీ మ్యునిసిపాలిటీ వారికిఁగాని తమకుచితమని తోఁచిన యితరసంఘము నేర్పాటుచేసి దానికిఁగాని హాలును ఒప్పగింతపెట్టుటకయి గవర్నమెంటువారి కందుమూలమున నధికారమిచ్చుచున్నాను

ఈశపథుని వివరింపఁబడిన షరతులకు లోఁబడి యిందులోఁ జెప్పఁబడిన హద్దుల మధ్యస్థమై యేడువేలరూపాయలవెలచేయు నించుమించుగా 1720 చదరపు గజములు గల స్థలమును దానిలోఁగట్టఁబడిన హాలును ఎల్లిగుర్రురూమును లైబ్రేరీరూమును కొట్లను మార్గములను ఫలవృక్షములను సమస్తమును మీ స్వాధీనముచెసి, వీనితో సంబంధించిన దస్తావేజులను మీకిచ్చివేసి, నాకుఁ గలహక్కులు బాధ్యతను సంబంధమును ట్రస్టీలయిన మీ కందుమూలమున సంక్రమింపఁజేయుచున్నాను

రాజమహేంద్రవరము
2 వ డిసెంబరు 1897 సం॥ } కందుకూరి - వీరేశలింగము

పదునేనవ ప్రకరణము

ఉదయగిరి శిఖరంబున రతనంపు బంతిచాయలఁ బ్రభాకరబింబంబు నేత్రానందకరమై పొడఁజూపి యజ్ఞానముఁబాపు సద్గురూపదేశవాక్యములవలె నంధకారమును మాపు తనకిరణ సహస్రములచే జగమున కమితోపకారము నొనర్చెను వ్యాఘ్రసింహాదిక్రూర మృగములు చీకటి గుహాలలోఁ డాగి తమ వేట కననుకూలముగఁ బగ లేటి కరుదెంచెనని విచారింపఁజొచ్చెను ఆసమయమున మహాపుర సమీపారణ్యమున నొకయున్నత పర్వతశిఖరముపై వేనవేలుజనములుచేరి మహాకోలాహలధ్వనులఁ జేయుచుండిరి ఏనుగుదంతము నడవిపందికొమ్ములు నెమలి పింఛములు పలువిధములగు పూసల పేరులు మొదలగు ననాగరికతసూచించు నలంకారములఁ గైకొని భిల్లులును నాగరికతసూచించు వేషములతోఁ గొందరు పురవాసులును మధ్యస్థితిలోనుండిన కొందరు కాపులునువచ్చి తత్పర్వతమున నాతురలతో నొక మహాకార్యమున కెదురుచూచుచుండిరి పర్వతముపైఁ జల్లదనమును వెదఁజల్లు విశాలములగుపందిళ్లు వేయఁబడియుండెను పందిళ్లకు నలుదెసలను మంగళకరముగఁ గట్టఁబడిన పచ్చని మామిడాకుతోరణములును నడుమతోరణములతో దండలుగాఁగట్టఁబడిన వనపుష్పములును స్తంభములకు జతగ నాటఁబడిన కదళీకాతరువులును తత్ప్రదేశమునకు శృంగారలక్ష్మిని రాజ్యలక్ష్మిని నాహ్వానము సేయుచుండెను ఈకోలాహలముతో జనులు మహోల్లాసాభరిత మనస్కులై యుండఁ గొందఱు పెత్తనమువహించి సందడిఁజేయవలదని జనుల నాజ్ఞాపించుచు హస్తములయందుఁ దమకు నెవ్వరునీయని యధికారమును దెల్పుకఱ్ఱలఁ దాల్చి యటునిటుఁ దిరుగసాగిరి అంతలో, నిశ్శబ్దముగనుండుడు వచ్చుచున్నారు వచ్చుచున్నారు జాగ్రత్త యను పలుకులువినఁబడఁ బ్రజలందరు వచ్చుచున్న యాపురుషునిపైఁ గన్నులు నిగుడ్చిచూడసాగిరి అప్పుడు ముందును వెనుకను నిరుఁగెలంకులను హస్తముల దండములఁబూని వేత్రహస్తులు స్తుతిపాఠములు సేయఁ బల్లెలనుండ ధనము నెరఁబెట్టుటచే వచ్చిన లోభిబ్రాహ్మణులు స్వస్తిచెప్ప, దుర్గంధభూయిష్ఠమగు నొకయడవి యేనుగుపై నమర్పఁబడిన బ్రాతయంబారిలో బాలీసునకుఁ జేరఁబడి యొకసుందరపురుషుఁ డిరువదియారు సంవత్సరముల వయస్సుగలవాడుగా నుండి యుడనెడఁ దనరాకకై ప్రజలు గావించిన యలంకారమును మెచ్చుకొనుచువచ్చెను అంబారిలో నాతని కెదురుగ నొకనల్లని స్థూలకాయుఁడు కొన్ని రాజకీయ వ్యవహారముల నాతనితో ముచ్చటింప నీ బాలుఁడు దలయూచుచుఁ గేల నప్పుడే త్రుప్పుపోవఁదోమిన ఖడ్గముతళతళ మెఱయఁ దనభవిష్యద్వృత్తాంతమునుఁ గూర్చి యువ్విళులూరుచునుండ నింతలో మావటివాఁడు

గజమును బండిళ్ల మధ్యమున నిలిపెను వెంటనే దౌలతరావు మెల్లగా నంబారిదిగి యాబా లునింకూడ వినయముతోడను భయముతోడను నొకరత్నకంబళముపై దింపెను దింపు నప్పటికి భిల్లులు ఘీంకార నాదములఁ జేసిరి పల్లలనుండి వచ్చిన కాపులు భయముచే నొత్తిగిలం గొందఱు మనస్త్రోత్తి హోల్కారుగారు వీరేయని యా బాలునిఁ జూపఁ దొడఁగిరి గండాభిల్లు తొంలియాభిల్లు వను వెంటనడువఁ, జోఫుదారులు మనుష్యుల నొత్తిగించి మార్గముఁ జూప దౌలతరా వొకహస్తమును హరిహరపాండ్యాజీ యొక నొకహస్తముఁ బట్టి తిన్నగ నడిపింప నీ బాలుఁడు వచ్చి సభాంతరమున వేయఁబడిన యొక వేదిక పైనున్న చిన్నకుర్చీపైఁ గూరుచుండెను దాని ప్రక్కనే సింహాసనమని యొక పెద్ద పీఠము వేయఁబడియుండెను అట్లు రఁదు సుఖాసీనుఁడైన పిమ్మట సభ్యులందరుఁ దమతమ యథాస్థానములపైఁ గూరుచుండ నంతట దౌలతరావు లేచి సభలోనున్న ధ్వని వారించి యిట్లు చెప్పెను 'ఓ సర్వప్రజలారా! మిమ్ముల నిక్కడికి నేను రావించిన కార్యము మీ రెఱుంగుదురు ఈ దినము సుదినములలో సుదినము ఈయన మనయేలికయగు హోల్కారుగారు తన సుసుమడుగలించిన పక్షమున నీయననే పెంపుడుకొమ్మని మల్హారురావు హోల్కారుగారు మరణశాసనమున వ్రాసిరి ఈయన యున్నతమైన హోల్కారు కుటుంబమున నుదయించినవారు ఆడుదాని యధమపరిపాలనములోనుండు టకిష్టము, పరువుఁగల మగవారికుండఁగూడదు మీ రీమహారాజుగారి పాదములు నమ్ముకొనియుండుఁడు ఈయన ధర్మప్రభువులు వెనుకటి హోల్కారుగారికి సన్నిహిత జ్ఞాతులు ఈయనఁ బెంపుడుకొమ్మని ఒస్వంతరావన్ని చెప్పినను రాణి వినదయ్యెను మీకుఁ దరకు నిష్టమైనచో నీయనకుఁ బట్టముఁ గట్టెదను ఇది మీకు సమ్మతమేనా?' అని దౌలతరా వుపన్యసింప, భిల్లులు కాపులు మొదలగు వారందఱు నైకకంఠ్యముగ మాకు సమ్మతమే మాకు సమ్మతమే యని యఱచి చప్పటలఁ గొట్టనారంభించిరి నింగిముట్టునట్టి చప్పటుల తోఁ బర్వతప్రాంతమున నున్న మృగసమూహములు బెదరిపారుచుండ దౌలతరావు 'శ్రీ మద్రాజాధిరాజ శ్రీమంతపంతు శ్రీయిందూరుపదపాదుషా శ్రీ మహాదేవ రఘు నాద గోవిందశాయాజీ హోల్కారుగారు' దయచేసి సింహాసన మెక్కుడని యాతని సింహాసన మెక్కించి యొక జరీకుళాయినిఁ దెచ్చి ప్రస్తుతమిదియే నవరత్నకిరీటమని వాని శిరమునఁ బెట్టెను తరువాత హరిహరపాండ్యాజి లేచి 'ఓ జనులారా! ఇక మీద మనయేలిక శాయాజీ హోల్కారుగారు అహల్యాబాయికి మీరు దమ్మిడీయైనఁ గప్పముఁ గట్టవద్దు కట్టినచో మఱల మనరాజుగారికి చెల్లించవలసియుండును గనుక మీరు రెండు నష్టములుఁ గల్గి చెడిపోవుదురు ఇందూరు రాజ్యముననున్న గ్రామములకన్నింటికి నీ విధముగానే మేము త్తరములు తాఖీదులు వ్రాయుచున్నాము అహల్యాబాయి రాణియనియెంచినవారిక

మానప్రాణములు దక్కవు ఇదివరకున్న యుద్యోగస్థులఁదీసివేసి క్రొత్తవారి నేర్పరతుము మీరందరు మహారాజుగారికి లోఁబడినట్లు మీభక్తిఁ దెలుపుఁడు' అని సింహాసాదముతో నడచెను అంతటగండాభిల్లు తెంతియాభిల్లు మఱికొందఱు కాపులు కరణాలులేచి రాజసింహాసనమునకు సాష్టాంగనమస్కారమొనర్చి తమ కత్తులపిడులు రాజునకందిచ్చి అందుమూలముగఁ దమరాజునికి లోఁబడుటఁ దెలిపి 'స్వామీ! మేముమాపన్నులను మీకిచ్చెదము అహల్యను రాణిగానెంచము మేము మీ కొఱకు హోల్కారు రాజ్యముకొఱకుఁ బ్రాణములు ధారఁ బోయుదుము దేశములందో మకొని యామెతోఁ గత్తిఁగట్టి యుద్ధముఁ జేసెదము' అని ప్రమాణములఁ జేసిరి అంతట శాయాజీ హోల్కారు మహారాజుగారు సింహాసనమువిడిచిలేచి యిట్లనిరి 'కాపులారా మీ కందఱకు సమస్త సుఖములుఁగలుగునట్లు నేముపరిపాలించెదము అహల్యాబాయి కాలమున మీకుఁగల కష్టములన్నియు నశించును ఖర్చులకు సొమ్ముగావలయును గనుక మీరు పన్నులు త్వరగా దౌలతరావునకు హరిహరునకుఁ జెల్లింపుఁడు' అని దౌలతరావునుఁ జూచి "నిన్ను మా సైన్యములకు సేనాధిపతిగా నేర్పఱచినారము హరిహరుని జస్వంతరావును మంత్రులుగా నియోగించితిమి గండాభిల్లు మన్నెస్థలానుబిరుదముతో నీయడవుల నేలవలసినది మఱియు నీ వహల్యకు లేఖవ్రాయుము ఇందూరు నగరము, కోట, సైన్యము, రాజ్యము, ఖజానా, మాదత్తుఁడనఁబడు మల్హారురావువారి యాభరణములు, మాకామె వారము దినములలోపున నొప్పగింపవలసినదనియు, నట్లు సమర్పింపదేని యుద్ధము సిద్ధమనియుఁ గలహమొనర్చినచోనిఁ బ్రాణములతో విడుచుటలేదనియు జీవితాశ గలిగినపక్షమున మాసొత్తు మాకిచ్చి మ రాజ్యమునుండి యెచ్చటకైనఁ బారిపోవలసినదనియు, నా మెకు వ్రాయవలసినది రేవాసర్కారు నాకిని గ్వాలియరు ప్రభువులగు సింధియా మహారాజుగారికిని మాకుసహాయముగ రమ్మని యుత్తరములు వ్రాయుము ఇది మీపని' యని నుచ్చరించెను అంతలో గండాభిల్లు పదునేడేండ్ల వయస్సుగల సుందరుడగు బాలునిఁ దెచ్చి మహారాజునకు మ్రొక్కించి 'దేవా! మాలొంటియాభిల్లు వీనిని మార్గమధ్యమునుండి తీసికొనివచ్చినాఁడు మా దేవతకు వీనిని బలిఁబెట్టఁదలచితిమి కాని రెండు మూఁడాటంకములు వచ్చుటచే వాని యదృష్టమున బలి మానితిమి వీఁడు చదువువ్రాఁత నేర్చినవాఁడట వినిని దమయొద్దనుంచుకొని మా వినయములగు పనులఁ జేయించు మండుఁడు' అని యాతనిని సమర్పించెను మహారాజు బాలుని సౌందర్యమును మెచ్చుకొని వానిఁ దాముంచుకొనుట కంగీకరింప, నిదివఱకు రెండుసారులు మృత్యుదేవతనోటనుండి బయటఁబడినందులకు సంతసించుచు నాబాలుఁడు హోల్కారువద్దకరిగెను తరువాత మహారాజు తన నిమిత్తము వేయఁబడిన గుడారములలోనికి నీబా

లకుతోడంగూడి వందిమాగధస్తోత్రములతోఁ జనియెను కాపులు తమ తమ గ్రామములకరుగ భిల్లు లాయుధములధరించి యాపందిళ్లలోఁ బండుకొని యక్కడికే తమ భోజనములఁ దెప్పించుకొని భుజియించిరి క్రొత్తహోల్కారుగారు పట్టాభిషిక్తులయిన వార్త గ్రామములలోఁ దెలియుటతోడనే సైన్యమభివృద్ధినొందసాగెను పెండ్లిళ్ళులేని ఘోటకబ్రహ్మచారులు, బిడ్డలులేని గొడ్డుపోతులు, కొంపలుగాల్చుటలో సాటితేటిన ప్రౌఢులు, దారులఁగొట్టు పచ్చిదొంగలు, బందెపోటుఁజేయు ద్రోపుడుకాండ్రు, నవలీలగ నరహత్యలుగావించు హంతకులు, రాజులక్ష్యములేని గడికారులు, మొండిబండలు, రాజ్యాపైనాగ్రహముగల దురాత్ములు, వెయ్యేల దుర్నీతిపరులందఱు, శాయాజీ మహారాజు సైన్యమునఁ జేరి యెపుడు దేశముఁగొల్లఁగొందుమో యెపుడు స్త్రీలఁ జెరఁబట్టుదుమోయని కోరుచుండిరి అహల్యాపాలనమున నిష్టములేని వారికిఁగూడ నీ సైన్యమునుఁజూడ నొకవిధమయిన భయముదయింప సకలదోషములు మూర్తీభవించి కొలువ నధికారము నేయు కలిపురుషునివలె శాయాజీని వారెంచఁదొడగిరి ఇదియైన మరునాడుదయమున హరిహరుఁడును దౌలతరావు నొకటిగఁగూర్చుండి యిట్లుముచ్చటించిరి

దౌల — ఓయీ హరిహరా జస్వంతిరావు పట్టాభిషేకమున కేమన్నాడు ? నీవతని వదలి యిక్కడికివచ్చినావేమి?

హరి — జస్వంతిరావునకు మన యీకార్యమిష్టము అందుచే నతడీవిషయమై మనతో మాటలాడునట కాబట్టి యీవేళ రాత్రి మనమిందూరు నగరమునకుఁ బోవలయును ఇష్టమున్నను జస్వంతిరావు నాశ్రయించి నేనుండనచో నాకు నొకగవ్వయు దొరకదు అతఁడు దేశముదోచుకొనుటకు నొప్పుకొనఁడు నీదయవల్ల నేను నాల్గుడబ్బుల సొమ్ము నార్జింపవలెననియున్నది

దౌల — నిజమే అతఁడెందులోను చేరఁడు చివరకు రాణినిదఱిమి మనమేబాగుపడుదుము చూడు నాకుధనమార్జింపవలెనని లేదు కమలభాయి విషయములో నాకు రాణికిఁగక్షవచ్చినందున నన్నామె యాడినమాటలకుఁ గసిదీర్చుకొనుటయే నాముఖ్యోద్దేశము పిల్లలుగలవాఁడవు కావలసినధనము నీవు దోచుకొని స్వీకరింపుము మీవంటి బ్రాహ్మణులకిచ్చిన పుణ్యము

హరి — నీవునాకుఁ జేసిన యుపకారమునకుఁ జాలసంతసించితిని శూద్రులలో నిన్నుమించినవాఁడెవ్వఁడులేఁడు సరే, కాని యీచచ్చుముండకొడుకును హోల్కారుగఁ జేసినావేమి ఆనకవీఁడు మన నెత్తిని పేడరాయునేమో

దౌల — ప్రస్తుతము నీని హోల్కారుఁగఁ జేసితిని కాని రాజ్యము స్వాధీనమయిన తరువాత నీయపాత్రపు చచ్చుపీనుగును సాగనంపి నేనీ రాజ్యము గైకొందును అంతవరకు నామకా, వాని నేర్పఱిచితిని ఇది రహస్యము జాగ్రత

అని వారు సంభాషించునంతలో నొక క్రొత్తపురుషుఁడట వచ్చుటచే వారు తమ మాటలు సమాప్తము కావించి మహారాజుగారున్న గుడారము వైపరిగిరి

పదునాఱవ ప్రకరణము

„అమ్మయ్యా! నా ప్రాణములిప్పటికిఁ జల్లఁబడినవే సీతా నేనదృష్టవంతురాల సుమీ" యని ముక్తాభాయి పలుకుటయు, సీత యాత్రముతో ,నమ్మా యేమి జరిగినది, యెందుచే మీరదృష్టవంతులు, చెప్పవచ్చునేని నాకాపంగలిఁ జెప్పుఁడు' అని ముక్తను వేగిరపెట్టుటచే నామెయిట్లని చెప్పఁ దొడగెను „ఓసీ సీతా నీవింక నెఱుఁగనే యెఱుఁగవా నిన్నరాత్రి మాయమ్మ సర్వజనశ్లాఘ్యమైన కార్యమొనర్చెను శ్రీగంగాధర జస్వంతరావుగారు, దౌలతరావు, హరిహరపాండ్యాజి మొదలగు వారు దాదాపుగ నూర్వురు గూడి యొకమందిరమున మాయమ్మపైఁ గుట్రలుపన్నుచుండిరి ఆసాయంకాలముననే మా యమ్మగారికి వ్రాలులేని యొకయుత్తరము వచ్చెను ఆజాబులో వీరందరుఁ గుట్ర పన్నుదురనియు జస్వంతరావుగారి వసంతగృహములోఁ గలిసికొందురనియు వారిం బట్టుకొనుటకదియె యదననియునున్నది ఆజాబుం జదువుకొని వీరావేశము నొంది యమ్ములు విండ్లు ఖడ్గములు మొదలగు నాయుధములతో మదగజేంద్రము నెక్కి నయనకల్హారముల యారుణ్యమును జూచి పౌరులు భయకంపితులై పారవీరపురుషోచిత వాక్యములు దురాత్ముల గుండియలు జల్లుమనఁ జేయ బయలుదేరెను బయలుదేరి యాకస్మికముగఁ దనపైఁ గుట్రలఁ బన్ను నన్నరాధములచోటఁ జేర కవాటములు బలిమిచే భేదించి యావసంత గృహమున వసంతజయంతకాంతుఁడగు జస్వంతుని, వాని చెలిమికాండ్రనఁ గొందఱనుఁ జూచి వారిలోఁ బెక్కండ్రఁ బట్టుకొని బంధించెను కాని దౌలతరావు మొదలగువారు గోడలుదాటి పలాయనులైరి అంతట వారందఱుఁ దమకుఁ బ్రాణదానమొసంగుమని రాణినిఁ బ్రార్థింప కాంతామతల్లియగు మాతల్లి కరుణారసైకప్రధానుతాలయి యందఱ క్షమించి యభయహస్తం బిడెను దౌలతరావు మొదలగువారు మందమతులై పారిపోయిరి కాని లేకున్న మాయమ్మ వారిఁ గూడఁ క్షమియించి యుండును ఇంక వారు మృత్యుదేవతకు బంధువులగుటచే పారిపోయిరి నాకోరికఁ దీర మాయమ్మయు జస్వంతరావు గారును సఖ్యతవహించినారు అదియే నాకు శుభసూచకము' అద్భుతరసముద

యింపఁజాలు నాపలుకుల నాలకించి సీత తన చెలి మనోరథము సగము నెరవేరినదను నానందమును, దనమనోరథము పూర్ణముగ భిన్నమైనదను విచారమును డెందమున నల్లడిఁగొన నిట్లనియెను "అక్కా' మన మిరువుర మొకశరీరముగ నుండునట్లింతటి నెయ్యముగలవారముకాఁబట్టి శరీరము సగభాగము సంతోషమను చివురులతో నుండ రెండవయర్ధము విచారమను పక్షవాతముచే స్పర్శ జ్ఞానములేక యున్నది ఇది నీకు సమ్మతమే నా? నిరపరాధియగు శ్యామసుందరుని నానిమిత్తము బ్రతికింపవు" అని నల్లగలువ రేకులనుండి వెడలు మకరందబిందువుల వలె కాటుకకన్నులనుండి జారిన నల్లనిబాష్పములు, ముక్త హృదయము గరగింప సీత విలపించిన, ముక్తతనచేతనైనంత ప్రయత్నముఁ జేయఁ దలంచి "ఓసీ యీదినమున మాయమ్మగారు నింబపురమున కరిగెదరు రాజపుత్రులువచ్చి నింబపురమును బట్టుకొని దుర్గాధ్యక్షుఁడగు శివనానాను బారఁదోలిరి అతఁడీదినము మాయమ్మవద్దికివచ్చినాఁడు అందుచే ఱేపు మనమందరము సైన్యసమేతముగ నింబపురములోని కరుగవలయును అచ్చటికరుగుటకు ముందె దత్తునుఁ గూర్చి చెప్పెద నీవు విచారింపక ప్రయాణమునకు సిద్ధమైయుండుము' అనిపలికి తనతల్లియొద్దకుఁ జనియెను అదివఱకె హల్యా శివనానా, తుకాజీ హోల్కారును క్రొత్తగాలోఁబడిన జస్వంతరావు మొదలగువారు పరివేష్టింప రాజకార్యాలోచనము సేయుచుండుటచే ముక్తతత్సమయమునకరుగుట యనుచితమని ప్రక్కగదిలోఁ గూర్చుండి వారి విస్రంభసంభాషణముల నాలకింపుచుండెను అంతట నహల్యాబాయి యించుక విచారగ్రస్తయై శివనానాను జూచియిట్లనియె "ఓయీ రాజపుత్రులు నింబపురముపై నెంతటిసైన్యముతో వచ్చినారు? మనసైన్యమునం దెంతమనము దీసికొనిపోవలయును' అన శివనానా 'పదివేలుండునని నేతలంచినాను రాజపుత్రులు శౌర్యవంతులు వారినింగెలుచుటయసాధ్యముకాఁబట్టి మనసైన్యము కూడనంతయుండవలెను తుకాజిహోల్కారును నన్నును ముందుగనంపుఁడు మీరుతక్కినసైన్యముతో రావచ్చును అనిరాణికుత్తరమొసగెను రాణియాపలుకులకు మెచ్చుకొని 'యున్నవారిలో నీవును తుకాజియుఁగాక విశ్వసనీయు లెవ్వరున్నారు? రాధాకాంతరావును నేనిదివఱదాక నమ్మియుంటిని శ్యామసుందర దతును నే నుటిదీయుంచుమన్నానను కోపముతో నతఁడు రఘునాథరావులోఁ జేరినాఁడట ఆతఁడు నాశత్రువులలోఁ జేరునని నే నెన్నఁడుఁ దలఁపనైతి అని విచారింపఁ దొడఁగినప్పుడు తుకాజీ మెల్లగా 'నమ్మా రాధాకాంతుఁ డట్టివాఁడని నేను నమ్మను అతని నియమములకు శత్రువులలోఁ జేరుట విరుద్ధకార్యము ఇదియబద్ధమే యోయని తలంచెదను' అని మనవియొనర్చెను ఆమనవి ననుగ్రహముతోఁ జెవియొగ్గి విని రాణితనచందువా పెట్టెలోనుండి యొకజాబుదీసి "నామాటలు మిమ్ము నమ్మింపలేకుండ

నను నీచిన్నియుత్తరము మిమ్ము నమ్మింపక పోదు చదువుకొనుఁడీ' యని యాచీటి తుకాజీపైఁ బడవేయ నాతఁడు దానినిట్లు చదువసాగెను "శ్రీరఘునాథరావు రాధాకాంతరాయున కాశీర్వచన పురస్కారముగ వ్రాయునదేమనిన, నీవు నాకు మిగులమిత్రుఁడవని నేనుమిగుల నమ్మియున్నాను నన్ను మొదట మీదేశముపై రమ్మని జస్వంతరావు పిలిచినాఁడు అతఁడు చలచిత్తుఁడని వినుటచే నాతనిమాటలు నమ్మి నేనురానైతిని నీవు నాతోఁజేరి యహల్యాబాయితో యుద్ధముఁజేయుటకు సమ్మతించితివి గనుక నేను రేపువచ్చి నిన్నుఁగలియుచున్నాను నీవు పుత్రభావముతోఁ బెంచుకొనుచున్న శ్యామసుందరునిని మీరాణీ యన్యాయముగఁ జంపింపఁదలంచుటచె నీ కాగ్రహము గలుగుట దోషముకాదు నీవుచేసినది రాజద్రోహముగాదు కాని యిందూరు రాజ్యముయొక్క గుట్టుమట్టులన్నియుఁ దెల్పుదునని నీవు వాగ్దానముఁ జేసితివిగనుక ఈవాగ్దానము నిలుపుకొంటివేని మాపేష్వావద్ద నీకుఁ దగినయుద్యోగ మిప్పించెదను రఘూనాథరావు, అయుత్తరము చదువుకొన్న తుకాజియు, విన్న శివనానాజస్వంతరావులును, నాశ్చర్యముచేఁ గొయ్యలయి మాటలాడనేరకుండిరి రాణి వారియాశ్చర్యమునుజూచి, 'యాశ్చర్యమెందుకు? ఇట్టివారుమన రాష్ట్రములోనే కులున్నారు గంగాధరజస్వంతరావూ! నీవుపాలిన కలహాంకురము మహావృక్షమై పెరిగి యున్నదిగదా? నీవులొంగినను నీచేఁజేరితులగు వారు లోఁబడలేదు దీనికంతకు నీవేకారకుఁడవుగదా యని తలవంచుకొని జస్వంతరావు తనయేలికతో, 'నమ్మా యీద్రోహమునకు మార్గప్రదర్శకుఁడను నేనే నాపొరబాటుక్షమించి నన్నెప్పటియట్ల మన్నింతురని ప్రార్థించుచున్నాను నేను చేసినపాపమునకు నాపశ్చాత్తాపమే నన్నుదహించుచున్నది మీరువేఱశిక్షింప నక్కరలేదు ఇంకమీయాజ్ఞనతిక్రమింపనని ప్రమాణముచేయుచున్నాను అని పరిపరివిధముల నామెను వేఁడుకొనెను రాణియు వానిమాటలకుసంతసించి కారుణ్యమొలికించు కటాక్షములు పరపి వానితో నిట్లనియెను 'ఓయీ మనరాష్ట్రమున భిల్లులబాధ యెక్కువగా నున్నది అదిగాక రెండుదినములక్రిందట శాయాజీ హొల్కారను పేరుతో నొక క్రొత్తరాజు బయలుదేరి పట్టాభిషేకముచేసికొన్నాఁడట వాఁడెవ్వఁడో యనామధేయుఁడు మాకుసన్నిహితజ్ఞాతినని చెప్పుకొని ప్రజలనుమోసము చేయుచున్నాఁడు శాయాజీయను నొక జ్ఞాతిమాకుండెను గాని యతఁడుమృతినొందెనని యెవ్వరోచెప్పినారు ఆమాట యబద్ధమో యీమాటయబద్ధమో తెలియదు భిల్లులువానితోఁజేరినారు దేశమునకు నిప్పుడు సేమములేదు ఇంక ముందు బొత్తుగ సేమముండదు అందుచేత, నే శూరుఁడైన భిల్లులనందఱశిక్షించి వారి నాయకులగు గండాభిల్లు మొదలగువారలఁ బట్టుకొని నాకొప్పగించి దేశమునఁద్రోపిడి మాన్పఁ గలిగెనేని వానికి నా కొమార్తెయగు ముక్తాబాయినిచ్చెదను ఆకార్యమును

చేయఁగలవాఁడు పళ్లెరములోనియీతాంబూలము నుగ్రహించవచ్చు' నని బంగారుపళ్లెరము నఁగర్పూరతాంబూలమిడెను అందఱు నొకరిమొగము నొకరుచూచుచు సందేహింపుచుండ జస్వంతరావుసంతోషభరితాంతరంగుఁడై లేచి యేలికతో నిట్లనియెను 'అమ్మా నేనీకార్యమును బూనెదను భిల్లుల లోఁబఱుచుకొనక జస్వంతరావు వేలినవారి మొగముఁ జూడఁడు రాకాచంద్రవదనయగు ముక్తాబాయిని విజయలక్ష్మితోఁగూడఁ బాణిగ్రహణము చేయుటయో, యోడిపోయి మృతినొంది వీరస్వర్గమున రంభాపాణిగ్రహణము చేయుటయో, నాకునీశ్వరుఁడు విధించినాఁడు ఈతాంబూలము నేనందుకొనుచున్నాఁడను' అని తుకాజీ శివనానాలు విస్మయమునొందఁ దాంబూలమునందుకొని గంగాధరుఁడు పలికి నిలుప యహ్యా యాతనింగని 'గంగాధరా నీవంతటికార్యమునకుండగుదువు చిరకాలము క్రిందట సంకురించిన యనురాగము ఫలము నచిరకాలమున నిచ్చుఁగాక నేను నింబపురముపైఁ జనియెద నేను మరలవచ్చువరకు గండాభిల్లుం గండడచి నీవు భిల్లుల గండఁడవైయుండవలె నీవిక పొమ్ము తుకాజీ! నీవుమనసైన్యములలో నొకవంతు నుంచి తక్కినవాహినులఁ గొని శివనానాసమేతుఁడవై రాజపుత్రులమీదికేఁజని రాణాకుఁ బుద్ధిఁజెప్పుము తక్కినసైన్యముతో రెండుదినములలో నేను వత్తును' అని యానతిచ్చెను వెంటనే రాణికి జోహారొనర్చి సెలవుఁగైకొని వారరిగిరి అపుడ ముక్తాబాయి మాలిన్యమెడలిన ముక్తాఫలమువలె ముక్తవిచారయై ముక్తినొందిన దానివలె ముక్తభయయై యౌవనప్రాదుర్భావముచే సంపూర్ణతనొందిన తనయంగముల సౌష్ఠవము వసంతకాలమున గెంజివురాకులనొప్పు మల్లికాలత చందమును విడంబింప, చెన్నడుము జవజవలాడ మందగమనముతోఁ జిరునగవుతో నలంకరింపఁబడిన నెమ్మొగముతో వికచారవింద యుగముఁబోలు కన్నుగవతోఁ దల్లికడకువచ్చెను తల్లి చేసినశపథమునుఁ బిరుసతల్లఁజూఁడగుగంగాధరుఁడు చేసినశపథమును ముక్తనుసంతోషసముద్రమున నోలలాడించు రెండు తెప్పలయ్యెను వచ్చిన కూతుం జూచి తల్లి ''తల్లీ! ఏమి నీనగుమొగము క్రొత్తవిలాసము నొందియున్నది జరిగినసంగతుల వింటివాయేమి'' యని తనకూతు హృదయ మావలికే జస్వంతునివంక మరలినదని యెఱుఁగుటచే నవ్వుచుఁబలికెను ముక్తలజ్జచే శిరమించుక వంచి నేలఁజూచుచు ''తల్లీ! నామనవి నాలకించి మాసీతహృదయము చల్లఁబడునట్లు దురదృష్టవంతుఁడగు శ్యామసుందరుని విడువుము ఇది చేయవేని సీత దుఃఖించును సీత దుఃఖించిన నేను దుఃఖింపకమానను నేను దుఃఖించిన నీకు దుఃఖము రాకమానదు కాఁబట్టి నన్నుదయఁజూడు తల్లీ' యని బ్రతిమాలెను ఆదీనాలాపములువిని తనకూతునకు సీతపైఁగల ప్రేమాతిశయమునుఁ జేయఁదలఁచినకార్యమునఁ గల పూనికయు నెఱిగినదగుటచే రాణికూతుం గనుంగొని ''నీవింత మూర్ఖపుపట్టు పట్టినావు

Science Paper Series—No. 8.

VOLCANOES —అగ్ని పర్వతములు

భూమిలోనుండి పైకిఁ ద్రోయఁబడిన పదార్థములచే నేర్పడు దిబ్బలకే యగ్ని పర్వతములని పేరు వీనిలోఁ గొన్ని చురుకైనవిగను మరికొన్ని ప్రచ్ఛన్నములుగను ఉండును అనఁగాఁ గొన్నిటినుండి అప్పుడప్పుడు అతి భయంకరముగ నీటిఆవిరి, మన్ను, దుమ్ము, రాళ్లు, కరఁగిన లోహములు, మొదలగు ననేకములు అతివేగమున పర్వతపుకొనయందున్న రంధ్రమునుండి త్రోయఁబడుచుండును వీనినే చురుకైన యగ్ని పర్వతము (Active Volcanoes) లని వాడుదురు మరికొన్ని చురుకుతనములేనివై ఎన్నటికిని హానికరములుగ నుండఁజాలవు ఉష్ణముగల ద్రవ్యములు వానినుండి త్రోయఁబడుచుండవు ఇట్టి స్థితియందున్న వానికి చల్లారిన (Extinct) యగ్ని పర్వతములని పేరు ఇంకను వేరువిధములగు అగ్ని పర్వతములు గూడఁగలవు అవి చాలకాలమువరకు ఆరిపోయియుండి ఎప్పుడో నూట నాట చురుకుతనము గలిగియుండును వీనినే నిద్రపోవుచున్న (Dormant) అగ్ని పర్వతములని చెప్పుదురు

అగ్ని పర్వతములు పరిమాణమున ననేకవిధములుగ నుండును సూక్ష్మమైన దిబ్బలు మొదలుకొని మిక్కిలి ఉన్నతమైన పర్వతములవరకును భేదించియుండును ఇందుల కుదాహరణముగ కాస్పియన్ సముద్రము(The Caspian Sea) వద్దనున్న పర్వతములు కొద్దిపాటిదిబ్బలుగను, దక్షిణ అమెరికాదేశమున ఆండిస్ పర్వతపంక్తిలోనున్న కోటపాక్సి(Cotapaxi) మొదలగునవి అగ్ని పర్వతములు మిక్కిలి యున్నతమైనవిగను ఉండినవి కోటపాక్సియను అగ్ని పర్వతముయొక్క ముఖము నాలుగువేల చదరపుటడుగులకన్న నెక్కుడు విరివిగనున్నది

అగ్ని పర్వతములయొక్క ముఖములు పళ్లెములవలె విరివిగను మధ్యను పల్లముగను ఉండును ముఖమధ్యమున నొక సన్ననిరంధ్రము ఉండును ఈరంధ్రము గొట్టమునుపోలియుండి పర్వతముయొక్క శిఖరమునుండి భూమియొక్క యంతర్భాగమువరకును వ్యాపించియుండును ఈనాళమునుండియే ఆవిరి మొదలగు ఉష్ణపదార్థములు దరచుగ పైకి త్రోయఁబడుచుండును ద్రవరూపమై యత్యుష్ణతఁజెందియుండు అంతర్భాగమునన్న రాళ్లు మొదలగుపదార్థము లీనాళమునుండి పైకివచ్చి పర్వతమునకు

నలుప్రక్కల పారుచుండును ఈద్రవపదార్థములు క్రమక్రమమున శితలముఁజెంది పర్వతపరిమాణమును అభివృద్ధి నొందించుచుండును

అగ్నిపర్వతముఖమునుండి యిట్టిపదార్థములు దరచు వెలువడి ప్రవహించుటచే శిఖరము నలుప్రక్కల విరవిగల కన్నములతో నిండియుండును ఇట్లు జరిగినకొలది కొంతకాలమునకా శిఖరరూపమే యంతరించి పూర్వపుశిఖరమధ్యమున నక్కడక్కడ సూక్ష్మమైన దిబ్బలేర్పడుచుండును ఈదిబ్బలకుకూడ సన్ననినాళములుండును వాని వెంబడినికూడ అగ్నిమయమైన ద్రవపదార్థములు బయలువెడలి యథాప్రకారముననే క్రిందికి ప్రవహించుచుండును ఈలాగున ఒకపెద్ద యగ్నిపర్వతము కాలక్రమమున ననేకములైన చిన్న యగ్నిపర్వతములుగ మారుచుండును

అగ్నిపర్వతము పగులనైయున్నపుడు ఉరుముధ్వనినంటి ధ్వని యొకటిముందుగ బయలుదేరును వెంటనే సమీపప్రదేశమున కొంచెము భూకంపము కలుగును క్రమక్రమమున నిది వృద్ధియగును తదనంతరంబ అగ్నిపర్వత ముఖముననుండు నాళము వెంబడి దుమ్ముతో కలసిన యావిరి, మేఘములయాకృతిని పైకెగయును ఈయావిరి కొంతకాలమునకు ఘనీభవించి నీరయిప్రక్కలగూడ వర్షరూపమున ప్రవహించును ఆవిరితో కలసి మీదికెగయు దుమ్ము చుట్టుప్రక్కల దట్టముగ వ్యాపించి యాకాశమును చాలదూరమువరకు కప్పివేయును

A D 79 వ సంవత్సరమున వెసూవియసు (Vesuvius) కొండపగిలినపుడు హెర్క్యులియమ్, పాంపేయై, స్టాంచియా, అను రోమనుదేశస్థుల పట్టణములు పూర్ణముగ నాశనముచేయఁబడినవి ఆసమయమున అగ్నిపర్వతమునుండి బయలువెడలిన దుమ్మును ఆవిరియు, ఆకాశమున పదియేనుమైళ్ల దూరమువరకు గాఢాంధకారము కలుగఁజేసెను దేశమందంతట రాళ్లవర్షమును ఇసుకవర్షమును కురిసినది ఇంకను ఇసుక మొదలగునవి మహావాయుపథమునబడి మింటికెగసి వందలమైళ్ల దూరమువరకును గొనిపోఁబడి ఇతరదేశములయందుఁ గూడ భయమును కలుగఁజేసినవి

ఈలాగున అగ్నిపర్వతము పగిలినప్పుడు అందులోనుండి వెడలురాళ్లు ఒకదానినొకటి తగులుకొని రాపిడిచే నిప్పును మెరుపును కలుగఁజేయును ఈవిషయములు రాత్రిసమయమున సులభముగ కనిపెట్టఁబడఁగలవు కోటపాక్సియను యగ్నిపర్వతము పగిలినపుడు రెండువందల టన్నులకన్న (200 Tons) నెక్కుడు బరువుగలగినరాళ్లు కొన్ని పదియేనుమైళ్లదూరము వరకును కొద్దినిమిషములలోనే కొనిపోఁబడినవి దీనిని పట్టిచూచినచో అగ్నిపర్వతమునుండి బయలువెడలు ఆవిరిబలమింతంతయని నిర్ణయించుట శక్యముగాదుగదా ఛిల్లి (Chilli) దేశమునందున్న యగ్నిపర్వతము పగిలినపుడు

మిక్కిలిబరువైన రాళ్లు ముప్పదియైదు మయిళ్లదూరము వరకును గూడ గొనిపోఁబడెను

పైనుదాహరింపఁబడినయటుల అగ్ని పర్వతములు పగులుటకును, అట్లు జరిగి నపుడు ఉష్ణముగల ద్రవపదార్థములును, ఆవిరియును, లేచినచ్చుటకును ఉండు కారణములఁ గూర్చి కొంచెము విచారింతము

భూమియొక్క యంతర్భాగమున ఉష్ణమధికముగ నుండుటచే అక్కడనుండు నీరు ఆవిరిగ మారవలసియుండును కాని యక్కడనుండు నీరు ఆవిరిగమారుటలేదు ఆవిరి కానైయుండియు ఆస్థలముననుండిన యమితమైన యణపుడుశక్తి మూలమున నీరు ద్రవపదార్థముగనే యుండును కాని ఈనీటికిని సాధారణముగ మనము చూచు నీటికిని అమిత భేదముగలదు భూమ్యంతర్భాగముననున్న నీటిని ఆవిరినీరని చెప్ప వచ్చును, అనఁగా ఆవిరి ఆగుటకు తగినవిభజన శక్తిని (Dissociation) కలిగి యుండియు, అణపుడు శక్తవలన (Pressure) అతిప్రయాసమున ద్రవరూపమును నిలుపుకొనుచున్నది కాని యణపుడుశక్తి ఎంతమాత్రము తగ్గినను అతిబలమున నా నీరు ఆవిరియగును

అత్యుష్ణముగలిగిన ఈనీరు అంతర్భాగముననుండు సమస్తపదార్థములలో ప్రవే శించియున్నది ఇందువలన నీరు ఆవిరియైనచో ఈపదార్థములుకూడ ఆవిరి బలమున పైకిదన్నకొనిపోఁబడును అగ్నిపర్వతముల మధ్యనుండు నాళములలో కొన్ని పదార్థ ములుకూడ నీయావిరి నీటితో నిండియుండును ఇందుచే నాళమందలి పదార్థముల లోపలనున్న నీరు, తనయుష్ణబలముచే నావిరియగుచు మీదనున్న సాధారణపు అణ పుడు శక్తినిజయించి యితరపదార్థములతోఁగూడ అగ్నిపర్వత ముఖద్వారమును ప్రవే శించును ఆవిరియొక్క శక్తి యమితంబగుటచే ఈపదార్థములన్నియు నతివేగమున త్రోయఁబడును సాధారణముగ నూరుడిగ్రీలయుష్ణమువలన (౧౦౦°) ఏర్పడు ఉష్ణమే మిక్కిలి శక్తిగలిగినదైయుండును ఇదియిట్లుండ, ఇంతకన్న నెన్నియోరెట్లు ఎక్కువ ఉష్ణముగలనీరు ఒక్కసారి ఆవిరియగునపు డెంత శక్తికలుగునో మీరే యూహింప వచ్చును భూమ్యంతర్భాగముననుండు ఆవిరులమిట్టిదియే గనుకనే అగ్నిపర్వతములు పగులునపుడంత యద్భుతములైనట్టియు, భయంకరములైనట్టియు, ఉత్పాతంబులు గలుగు చున్నవి ఇట్టుబయలు వెడలు ఆవిరి మింటికిఁగూడ నెగసి ఉన్నతప్రదేశముల ఘనీభవించి దూరస్థలములయందు వర్షమును ఇచ్చుచున్నది ఒకానొకప్పుడు అగ్ని పర్వత ముఖమంతయు ఆవిరిచే ముక్కలుగఁగొట్టఁబడి అన్నుకొని పోఁబడుటకూడ కలదు ఇందులకు నిదర్శనమేమన ఆగష్టు 1883 వ సంవత్సరమున కారకటు దీవిలో సంభవించిన ఉపద్రవములో అగ్నిపర్వత ముఖమంతయు పూర్ణము నాశనముచేయఁబడి

నది అగ్నిపర్వతమునుండి వెడలు ఆవిరి, భూమ్యంతర్భాగమువనుండు ఉష్ణముగల ద్రవపదార్థములనుగూడ త్రోసికొనిపోవుచుండును ఈలాగున నీవలకువచ్చు ద్రవపదార్థములు (Lava) పర్వతముఖమునుండి ప్రక్కలపైఁబడి యతివేగమున క్రిందికిఁ ప్రాకును అట్లు ప్రాకునపుడు జంతునాశనమును వృక్షనాశనమును ఎక్కువగఁగలుగును కరగఁబోసిన లోహములవలనె ద్రవపదార్థములుగూడ ప్రకాశమానములై రాత్రులయందు వెలుతురు నిచ్చుచుండును

ఈయగ్నిమయమైన ద్రవముల ప్రవాహము అతివేగముగచలించును 1805 వ సంవత్సరమున వెసూవియస్సు కొండపైనుండి బయలువెడలిన ద్రవప్రవాహమునాల్గు నిమిషములలో మూడుమైళ్ళదూరము పోఁగలిగినది 1840 వ సంవత్సరమున లావా (Mount Doa) పర్వతమునఁ గలిగిన ఉత్పాతములో ద్రవపదార్థప్రవాహము రెండు గంటలలోపల పదునెనిమిదిమైళ్ళు పోగలిగినది అగ్నిమయమైన ఈప్రవాహము తాకిన దానినెల్ల నాశనముచేయుచు పోఁగలిగినంతదూరము పోవుచున్నది కాని ఇంతిదూరము మాత్రము పోఁగలదని నిర్ణయించుట మనకింతయు శక్యముకానేరదు 1783-85 వ సంవత్సరములలో ఐస్లాండు (Iceland) దీవిలో ఇట్టి యగ్నిప్రవాహము సముద్రగామియగు వరకును నాగలేదు ఆప్రవాహమువలన అనేకములయిన ఏళ్ళు, చెరువులు, లోయలు కప్పఁబడినవి నదుల నిట్టిప్రవాహము అడ్డగించినపుడు ఆనదిలోని నీరు వేరుమార్గమున తిరిగి ప్రవహించును అపుడామార్గముననున్న పట్టణములు నాశనములగుటకూడ లటసించుచుండును

అగ్నిమయమైన ఈద్రవప్రవాహము (Lava) చల్లపడినపుడు ఉపరిభాగము మాత్రమే చల్లపడును అంతర్భాగమున ఉష్ణమున్నను పైకిరానేరదు పైనున్నచల్లదనము లోపలకు పోనేరదు ఇది యా ప్రవాహపదార్థములకు స్వభావసిద్ధము (Non-conducting Material) ప్రవాహము చాలించినవెనుక అనేకసంవత్సరముల వరకును కూడ దానియడుగున ఉష్ణముండి నటుల కనిపెట్టియున్నవారు ఇందువలన నా ప్రవాహపదార్థమున నెక్కడనైన రంధ్రములుండినచో వానినుండి లోపలినుండి ఆవిరి బయిలు వెడలుచుండును 1858 వ సంవత్సరమున పగిలిన వెసూవియస్ కొండవలనఁ గలిగిన ప్రవాహములో 1873 వ సంవత్సరమువరకును ఉష్ణము గనిపెట్టఁబడినది

సాధారణముగ అగ్నిద్రవములు బయలు వెడలిన వెంటనే అగ్నిపర్వతము యొక్క తీక్షణత తగ్గిపోవును ఉరుమువంటి ధ్వను అంతరించును భూకంపము గలుగనేరదు అయినను చాలకాలము వరకుపర్వతమునుండి విషవాయువులు బయలువెడలుచు జంతునాశనము చేయుచుండును వీనిలో ముఖ్యముగ బొగ్గుపులుసుగాలి (Carbonic acid gas) అతివిస్తారముగ బయలు వెడలుచుండును

సాధారణముగ అగ్నిపర్వతములు సముద్రప్రాంతములఁ జేరియుండును ప్రస్తుతము భయోత్పాతములై చురుకుతనముగలవిగాక ఇంకను ననేకములు ఆరిపోయినవి భూభాగమున ననేక స్థలముల ఉండియున్నవి ప్రకృతమున పనిచేయునట్టియు పూర్వమున పనిచేసినట్టియు, వానినన్నిటిని కలుపుకొనినయెడల భూభాగమున నెల్లస్థలముల నగ్నిపర్వతములున్నవని చెప్పవచ్చును ఈకారణమువలననే భూమ్యంతర్భాగము అత్యుష్ణముగలది యనుటకు సందేహముండవలదు

అగ్నిపర్వతములు గొప్పపర్వతపంక్తుల ననుసరించియేయున్నవి భూమియొక్క ఉపరిభాగము ముడుతలుపడుటచే పర్వతపంక్తులు ఏర్పడుచున్నవి ఇట్లు భూభాగము కొన్నిచోట్ల ముడుతలుపడి పైకిలేచుటయు, అందువలననే యది మరికొన్నిచోట్ల పల్లముగుటయు తటస్థించును భూమి ముడుతలు పడినపుడు, భూమ్యంతర్భాగముపైనున్న యొత్తుడు శక్తికొంతతగ్గును అందువలన నక్కడనున్న నీరు ఆవిరియగును ఆ ఆవిరి తన బలమునలేచి బయలు వెడలినపుడు అగ్నిపర్వతములు కలుగును ఇదియె వీనిముఖ్యరహస్యము

DUTIES OF STUDENTS.

విద్యార్థుల ధర్మములు

సుహృదులగు నో సహవిద్యార్థులారా!

ఇప్పుడు పాఠశాలలయందు హూణవిద్య నభ్యసించువారికే విద్యార్థి నామము (Student) సాధారణముగాఁ జెల్లుచున్నదిగదా వారిధర్మములు చదువునందు శ్రద్ధవహించి యనుదినమును క్రమముగా బడికిఁబోవుటఁ దప్పక పరీక్షలందేరుచు వినయాది సద్గుణములుగలిగి మెలంగుటయని మన మెఱుఁగుదుము కాని వారివిధులు వీనితో నేసమాప్తినొందలేదు నేనిప్పుడింతకంటె భిన్నమయినవియుఁ బ్రధానమయినవియుఁ దగినంతవఱకు సామాన్యముగా నెవ్వరికిని తెలియనట్టివియునగు విధులనగూర్చి ముచ్చటింపఁ బోవుచున్నాను మనయొక్కయు మనదేశముయొక్కయు సుఖస్థితి వక్ష్యమాణ విధులననుసరించియే యుండును విద్యార్థిదశ ననుసరించియే ముందుదశయుండును ఇప్పుడుమనమేమి విత్తుదుమో ముందు మనమును మనదేశమునుగూడ దానిఫలము ననుభవింతుము కాఁబట్టి మనకట్టి ప్రథమదశయే, హృదయమునందు సద్ధర్మములు నాటవలసినకాలమైయున్నది పూర్వకాలమందు మనప్రాచీనులు నాగరికాగ్రగణ్యులై యప్పటి విద్యలన్నిటియందును పాండిత్యముగలిగి కదాఁ బ్రసిద్ధిఁ జెందినవారుగదా

అయినను అప్పటియుచ్చదశ తరువాతఁ గొంతకాలమునకుఁ గొన్ని కారణములచే నడుగంటవలసినదాయెను ఇప్పుడు పశ్చిమదేశస్థుల సంసర్గముచేఁ గొంతయభివృద్ధి గలుగుచున్నందుకు మన మెంతయు సంతసింపవలసియున్నది చరిత్రలమూలమున దేశముయొక్క ముందుస్థితి రాజకీయసంస్కారకర్తలకంటెను (Political Reformers) సంఘసంస్కారకర్తలకంటెను (Social Reformers) మతాచార్యులకంటెను నెక్కువగా ముందు ప్రజలుకాఁబోవువారి ననుసరించి యుండునని తెలియుచున్నది పాఠశాలలయందుఁ జదువుకొను విద్యార్థులుదక్క దేశమునకు ముందుప్రజ లెవ్వరగుదురు? ఇప్పటి విద్యార్థిజనమే దేశమునకు భవిష్యజ్జనమగుచున్నది కాఁబట్టి ముందుసుఖపడఁగోరితిమా యిప్పుడు విద్యార్థులకుఁ దగినయూహలును, గుణములును, నీతులును బోధింపవలసియున్నది కనుక దేశభవిష్యదవస్థకుఁ గారణులగు విద్యార్థుల విధులనుగుఱించి యించుక విచారింతము విద్యాభ్యాసము కేవలము జీవనాధారము సంపాదించి తాము ను దమ పిల్లలును సుఖస్థితియందుండుట కొఱకే కాక మనము స్వచ్ఛమైన గౌరవోన్నతగుణములతో వెలయుటకని తలఁపవలెను నీచగుణములనె యవలంబించి యందఱిని మెప్పించుటకై ప్రయత్నించుచు పొగడ్తల కెదురుచూచుచుండుటకంటె, సున్నతగుణముల నవలంబించి యొకరికి మార్గదర్శకులగుటయే శ్రేష్ఠతరము విద్య, వశీకరణబలమును, నధికారబలము నిచ్చునందురు ఎవ్వఁడుసర్వకార్య సర్వవిషయములకు స్వసౌఖ్యము నె ముఖ్యముగా నెంచి దానితోనె, దనివిఁజెంది తనవిద్యయంతయు జీవనాధారము కొఱకెయని తలఁచునో వానికి వా విద్య పైరెండు శక్తులనియ్యఁజాలక వానికిఁ దక్కుంగలమృగసాదృశ్యమునుగూడఁ గలుగఁజేయుచున్నది పసుపక్ష్యాదులుగూడఁ దమపిల్లలకాహారమెట్లు సంపాదింపవలెనో లేమెట్లుసుఖింపవలెనో యెఱుఁగును కాని భగవంతుఁడు మనలను వానితో సమానస్థితియుందుంచక మనకు వివేకమును దయచేసి స్వజనము నేకాక జనసామాన్యమును గూడ నుచ్చనీచదశలకుఁ దీసికొనిరాఁగలిగినంతసామర్థ్యమునుగూడ ననుగ్రహించి యున్నాఁడు దేశముయొక్క యౌన్నత్యమును నభివృద్ధియు స్వప్రయోజన పరులవలనఁ గాక స్వవిషయమునకంటె దేశవిషయము నె యెక్కువగా నెన్నుచుఁ దమ జీవమును, విద్యను, బలమును లోకోపకారమునకె ధారపోయు ధీరులవలననే కలిగి వారినేయనుసరించి యుండును దేశక్షేమాభివృద్ధుల కాధారులై వానికొఱకె తాముజీవించుట, పనిఁజేయుట, తుదకు మరణమునుగూడ మనఃపూర్తిగానొందుట గూడనొనర్చిన మహానుభావుల సద్గుణము లవశ్యాచరణీయములుకావని జ్ఞానలేశముగల వారెవ్వరనఁగలరు? ముఖ్యముగానిదియే మనస్సునందు దృఢముగా నాటుకొనవలసిన విషయము ఇదియే నిజమైన స్వదేశాభిమానమును (True Patriotism) గలిగించునది

ఇందుకై మనకుఁ బ్రధానవిధియొక్క యున్నతాభిప్రాయము (High Ideal of Duty) ముఖ్యముగానుండవలెను అవశ్యాచరణీయము (Duty) నెవ్వఁడు నెరవేర్పకుండునో వాఁడు జన్మఋణ విముక్తుఁడు కాఁజాలఁడు తనవిధాయక ధర్మములందు గౌరవాభిప్రాయము (High Conception of Duty) గలిగి జన్మఋణమును దీర్చుకొనఁ దలఁచినవాఁడు తాను దనసంసార పోషణమునకే కాక, లోకోపకారమునకుఁ బుట్టినానని భావించును అన్యోన్యసహాయములేక జీవయాత్ర జరుగదు ఎంతతృణకార్యమునకైన నితరులతోడుండవలెను పుట్టుకమొదలు గిట్టునఱకును నిట్లేజరుగవలెను అట్టి వాఁడు ప్రకృతి (Nature) బోధించు సారమును బూర్ణముగా గ్రహించి లోకోపకారమునకే భగవంతుఁడు తనకాయువొసంగెనని యెంచి వారిని సుఖస్థితియందుంచుటకై ప్రయత్నించుచుఁ దానుస్వదేశస్థులలో నొకఁడనని యెంచి వారికుపకారము చేసి తానుసుఖించును సంసారక్షేమముఁ జూచువాఁడు దానినే రక్షించును దేశక్షేమముఁ జూచువాఁడు సంసారమును, దేశమునుగూడ సుఖస్థితియందుంచును "సమానాంశముగల వానిలో స్వల్పము, ఘనమునందిముడఁగలుగును గాని ఘనము స్వల్పమునం దిముడఁ జాలదు" అను రేఖాగణితశాస్త్రమునందలి న్యాయముచే (Geometrical axiom—The greater can include the less, but not the less the greater) సంసారము దేశమునందొక భాగమేయనియెంచి భ్రాతృభావముగలిగి పనిచేయు లోకోపకారులు లెక్కకు మిక్కిలి తక్కువ మనమెవ్వనినైనఁ బ్రేమించితిమా వాని నింద్రుఁడవు చంద్రుఁడవని ఘట్టువలె పొగడక వానిలోపములను స్పష్టముగాఁ దెలిపి వాని నిజస్థితిని వానికిఁ జూపుటయేగదా మనధర్మము తాను సర్వజ్ఞుఁడనుకొని తనకభివృద్ధికంక నవకాశములేదని విఱ్ఱవీఁగు వానికంటె నెంతజ్ఞానమున్నను మితజ్ఞుఁడననుకొని సదాచారము నెచటనున్నను గ్రహించి దురాచారమును బరిత్యజించు మహనీయుఁడు మాన్యుఁడు కాఁడా? జనులెప్పుడు తాము సర్వజ్ఞులమనుకొని గర్వించియుందురో వారి యభివృద్ధియు నంతటితోనె నిలిచి క్రమముగానశించును వారి యధఃపతనమునకిదియె కారణమగును తన యర్హకృత్యమును (Duty) జ్ఞాపకముంచుకొని నిజమైన స్వదేశాభిమాని తనదేశముయొక్క సదాచారమును గ్రహించుచు, లోపములను, దురాచారములను, వెల్లడిచేయుటకు వెఱవక నిష్పాక్షిక బుద్ధితో మెలఁగుచుండును ఇదియె మాతృభూమియందుండవలసిన ప్రేమ దీనినే స్వదేశాభిమానమందురు అంధప్రాయముగా గుణములనే వేనోళ్ల వర్ణించుచు లోపములను దెలుపువారిని జూచి యసహ్యపడు వారెన్నటికిని దేశాభిమానులుకారు కనుకనె, రివరెండు ఫాదరు డైడను (Rev Father Didon) అను ఫ్రెంచిదేశపు గ్రంథకర్త యిట్లువ్రాసియున్నాఁడు:-

“భ్రమయు నిచ్చకమును దూరముగానుంచి నా దేశముయొక్క నిజస్థితినిగనుఁగొనఁ జూచుచున్నాను ఆత్మాభిమానము, ద్వేషము, నసహ్యమును స్వరూపముగాఁగల బూటకపు స్వదేశాభిమానము, నే నెన్నఁడును సహింపను’ విద్యాధికుల యర్హాకృత్యములనఁగా “శ్రేయాన్ స్వధర్మో విగుణః । పరధర్మాత్స్వనుష్ఠితాత్ । స్వధర్మే నిధనం శ్రేయః । పరధర్మో భయావహః॥” అని భగవద్గీత తృతీయాధ్యాయము శ్లో॥ 34 (అనఁగా ఇతరుల ధర్మముకంటె గుణరహితమైనను స్వధర్మమే మేలు అదిచావును గలిగించినను సరె పరధర్మము భయంకరమైనది) “దుశ్శీలోపి ద్విజ పూజ్యో । నతు శూద్రో జితేంద్రియః । కః పరిత్యజ్య గాం దుష్టాం । దుహేత్ శీలవతీం ఖరీమ్॥’ అని పరాశర స్మృతి అధ్యాయము 8 శ్లో 25 (అనఁగా దుస్స్వభావుఁడయ్యును బ్రాహ్మణుఁడు పూజ్యుఁడు శూద్రుఁడు జితేంద్రియుఁడయ్యును బూజింపఁదగఁడు ఎవ్వఁడయిన చెడ్డయావును విడిచి మిక్కిలి పాలిచ్చు గాడిదను బితుకునా?) మొదలగు నీతిరాజముల ననుసరించి “మనము బ్రాహ్మణులము మనవిధులనుగూర్చి పశ్చిమదేశస్థు లుపన్యసించిన మనమెంతమాత్రము వినరాదు మనపూర్వులు నాగరకాగ్రగణ్యులై సజ్ఞాన జ్యోతి వ్యాపించియున్నప్పుడు వారు పట్టజానపదులై యంధకార కూపంబునఁ బెనఁగులాడెడివారు అని జనసామాన్యమునకు బోధించుటగాని “శాస్త్రకారుఁడు వెఱ్ఱివాఁడై వ్రాసినాఁడటండీ సర్వవిదులు వారెక్కడ? మనమెక్కడ? ఆయాచారమెందుకుఁ బుట్టినదో’ యని సంస్కారణము నోర్లక, యంధునివలె నాచారంపుహరింబడి యోగును బాగునుగూడ నవలంబించుచు సంస్కారకర్తలఁ జూచి పరిహసించుటగాని “మనకు దానియందు విశ్వాసములేకపోయినను, లోకానికి వెరచిచేయవలెనండీ మనము బొత్తిగా మానవేయఁగూడదు ఎవరియిష్టము వారిది ఒకరిని మనమాక్షేపించఁగూడదండీ’ యనుచు మూఢవిశ్వాసమునె నిలుపఁజూచుచు నశాశ్వతమైన మూఢజనప్రీతికై కపటనటనమును జూపుటగాని యెంతమాత్రమును గానేరవు సహోదరభావముచే నందఱిని బ్రేమించుచు ధర్మమెవ్వరియందున్నను సాంతముగా గ్రహించుచు నధర్మము మనశాస్త్రములందున్నను బూర్ణముగా వదలుచు మనపూర్వులు సర్వవిదులను జపము మాని మనప్రస్తుత స్థితినరయుచుఁ జేయుపనులయొక్క యుద్దేశములును లాభనష్టములును ముందుగా విచారించుచుఁ గపటనటనలుచూచి తోడివారలుఁగని సంతోషించినను సర్వజ్ఞుఁడైన దేవునకవి ప్రీతికరములుగావని యెంచుచు మనసద్ధర్మముల నెఱుఁగనివారికఁ గలుపుచు భగవత్ప్రీతికరముగా మెలఁగుటయె మన యర్హాకృత్యము (Duty)

(సశేషము)

ఆంధ్రకవులు.

తృతీయభాగానుబంధము

పోడూరి- పెదరామామాత్యుఁడు

ఇతఁడారువేల నియోగిబ్రాహ్మణుఁడు, భారద్వాజ గోత్రుఁడు, ఆపస్తంబ సూత్రుఁడు, శివరామమంత్రికిని సీతమాంబకును బుత్రుఁడు ఇతఁడు శివరామాభ్యుదయమను ద్వ్యర్థికావ్యమును రచించెను ఇతఁ డీగ్రంథమును గురుజాల పేరయార్యుని ప్రేరణమునఁ జేసెను కవి కృతిప్రేరకుని తన గ్రంథమునందు

సీ. ఏమంత్రికులపూర్వుఁ డిలఁ జమత్కారభారతమందె శ్రీరంగరాజనాముఁ
డేమంత్రిముత్తాత యాచల్లయజ్వ దాక్షాయణీపరిణయ గ్రంథమందె
నేమంత్రితాత యజ్ఞామాత్యుఁ డొనరించె సప్తసంతానముల్ సరవితోడ
నేమంత్రిపితి పార్వతీశ్వరుఁ డాదిమ దాతయై పద్యగద్యంబులందె
నట్టిగురుజాలకులకలశాబ్ధివిధుఁడు । రసికుఁ డిపటూరిమల్ల నారాధ్యశిష్యుఁ
డ భవపూజాధురంధరుఁ డైనపేర । ఘనుఁడు సాంఖ్యాయనసగోత్రుఁ డైనయుసిరుల

ఇట్లువర్ణించి, అతఁడు తన్నుఁ గూర్చి పలికినట్లుగా నీ క్రిందిపద్యములను జెప్పికొని యున్నాఁడు —

సీ. అనఘుభారద్వాజమునిగోత్రజాతు నాపస్తంబసూత్రుఁ బ్రశస్తచరితు
ఘనునిఁ బోడూరి వేంకటమంత్రివరునప్త మహితధీబాపయమంత్రి పౌత్రు
శివరామమంత్రికి సీతమాంబకు సూను లైమించు బాపార్య రామ రాను
జులలను వ్వారిలోన గణనకెక్కిన పెదరామకవీంద్రు బ్రశస్యచరితుఁ
జిత్రయనుకాంధ్ర సంస్కృతశ్లేషకవిత । రచనసేయంగ నేర్చు భారతీకరుణను
రాజవిద్వత్సభలయందుఁ బూజితుఁడగు । నన్నుఁ బిలిపించి పలికెఁ బ్రసన్నఫణితి

సీ. నీవంశపూర్వాధీనిధి కొండకవిచెప్పె భార్గవాభ్యుదయ ప్రబంధమెలమి
నీయన్న బాపమంత్రి రచించె నోగి సుషాకన్యకాపరిణయ కావ్యమెసఁగ
నీతమ్ముఁ డసమునందె నిరోష్ఠ్యజానకీకల్యాణకృతి రామకవివరుండు
నీవు ప్రౌఢోక్తని నిర్మించినావు కౌసల్యాపరిణయాది సరసకృతుల

మతి యుదాహరణాది చమత్కృతులను। సంస్కృతాంధ్రకవితఁ జెప్పఁజాలినట్టి
।ప్రౌఢసత్కవి వీవె ధరాతలమునఁ। గలితగుణగణ్య పెదరామకవివరేణ్య

ఈపెదరామకవి సంస్కృతాంధ్రకవులను స్తుతించినపిమ్మట శ్లేషకావ్యములకు మార్గదర్శి యైన పింగళి సూరనామాత్యునిట్లు పొగడియున్నాఁడు –

ఉ శ్లిష్టకవిత్వవైఖరివిచిత్రతత రాఘవపాండవీయ ము
త్కృష్టముగా రచించి జగదేకనుతుల్గనిధాత్రిలో నవ
స్రష్టయనంగఁ బద్మభవసన్నిభుఁడైన మహాకవీశ్వరా
భీష్టతమ ప్రభావుఁడగు పింగళిసూరకవీంద్రుఁగొల్చెదన్

కావ్యప్రేరకుఁడైన గురుజాల పేరయార్యుని యభీష్టప్రకారముగా నీగ్రంథమును గోదావరిమండలములోని యాచంట గ్రామమునందలి రామలింగేశ్వరస్వామి కంకితము చేయుట చేత నే కవి గోదావరిమండలములోని వాఁడగుట స్పష్టమగుచున్నది ఈతనికాలము నిశ్చయముగాఁ దెలియరాదుగాని యితఁడు నూఱు సంవత్సరముల క్రిందటివాఁడని తోఁచుచున్నది ఈతనికవిత్వధార యనర్గళమయి మృదువుగానున్నది కవితాధోరణి తేటపడుటకయి శివరామాభ్యుదయములోని రెండుపద్యము లిందుదాహరింపఁబడుచున్నవి ––

చ తరమెనుతింపఁగా నగణితస్ఫురితాంకితఁ దద్ధరాధి నే
త రసికుఁడౌ ననంత వసుధారిఘుఁ డుగ్రపురారి భీముఁ డు
ర్వర నుతికెక్కెమించె వృషవాహసమాఖ్యుఁ డహీనసద్గుణో
త్కరవరుఁ డాజి భీకర నితాంతపరాక్రమశాలి యౌనన౯ ––ఆ ౧

మ అలర౯ దత్సుకుమార భ సుర సహాయం బొప్పఁగాఁ దారకో
జ్జ్వలనామాహిలి దానకాంక్ష విబుధాంచద్భర్తయౌ దాన నా
కులసత్సంతతిఁ జూడవచ్చె నమితౌత్సుం డింపుమీఱంగ మం
జులతారామమహాధ్వరాజలవరాంశుల్గల్గు నవ్వీటికి౯ ––ఆ ౨

రామావధ్యుల- కొండుభట్టు

ఈకవి కపిలగోసంవాదమనుపేర నధ్యాత్మవిద్యాప్రతిపాదకమగు నాల్గాశ్వాసముల పద్యకావ్యమునురచియించి యహోబిలనృసింహస్వామి కంకితముచేసెను ఇతఁడు వైదికబ్రాహ్మణుఁడు, హరితసగోత్రుఁడు, నరసావధానికిని అక్కమకును పుత్రుఁడు ఇతఁడించుమించుగా నూఱు సంవత్సరములక్రిందటి వాఁడని తోఁచుచున్నది ఈతని కవిత్వము మృదువయి నాతికఠినమయి శ్లాఘ్యముగానున్నది కపిలగోసంవాదములోని

యొక్కొక్క యాశ్వాసము నందలి పద్యము నొక్కొక్కదాని నిందుదాహరించు చున్నాను —

ఉ ద్వైతముచే ననిత్యసుతదారధనాద్యఖిలైహికోత్సవ
వ్రాతములందు దైవతనివాససుఖంబులయందు లోలుఁడై
పాతరలాడువారల కపారత నిత్యసుఖాబ్ధి నేల యే
భాతి లభించు సద్గురుకృపామహిమం బొడగూడ దేనియున్ — ఆ ౧

శా జైనా మీమదులం దసూయ యనసూయాదేవిపైఁ బూన మే
మానాతిం జెనకంగఁ జాలుదుమె మీయాలాపముల్గూర్పరా
దైనం బోయెదమందు నేమగునొయం చాదేవదేవోత్తముల్
గానం బోయిరి యమ్మునీంద్రునిసతిన్ గాపట్యవేషంబులన్ — ఆ ౨

శా వేదాంతార్థసముజ్జ్వలాగ్ని భవసద్విజ్ఞానదీపంబుఁ దా
నాదిన్ మానసముం గరంగఁగ సముద్యల్లీలమైఁ బూని స
మ్మోదంబొప్పఁగ హృద్గృహాంతరవసన్మోహాంధకారంబు వి
చ్ఛేదంబై చనఁ జొచ్చియుండఁగలయన్ శేషాహిభూషున్ బరున్ — ఆ ౩

ఉ ఆపరమేశ్వరుండు సకలాంతరబాహ్యములందు నెల్లఁ దా
వ్యాపకుఁడౌట లింగతనువందును బింబితుఁడయ్యె నందుచే
రూపరి జీవుఁడై మిగులరూఢిని గర్తను భోక్తనంచు సం
తాపము నొందుచుండుఁ దనుఁ దాఁగనలేమి నినెల్లభంగులన్ — ఆ ౪

మ ప్రతిబింబంబులనంగ దుర్విషయదుష్ప్రజ్ఞాదిదుర్వాసనల్
సతతంబున్ మదిలోనఁ బాదుకొన నిశ్చాంచల్యముం బొంద నీ
కితరభ్రాంతులఁ ద్రిప్పుచున్ శ్రవణవాగిత్యాది సంసర్గ సం
గతులం బర్వకొనంగ లేనియవియాఁ గౌటిల్యమాలిన్యముల్ — ఆ ౫

ఉ చక్కెర పుచ్చకాయవలె సంతనగా నొనరించియుంచ నం
దెక్కడ నైనఁ జేఁదుగలదే విను మాత్మ యఖండరూపమై
పక్కటిలంగ వేఱొకటి భేదము తోఁచునె యెట్లు చూడఁ దా
నొక్కటి యొక్కటే నిజము నొక్కటియన్నదియు న్విచిత్రమే, — ఆ ౬

పెనుపల్లె- బాపనామాత్యుఁడు

ఈకవి సీతావిజయమను నేకాశ్వాసప్రబంధమును రచించెను ఇతఁడు నియోగి బ్రాహ్మణుఁడు, కోనయామాత్యపుత్రుఁడు ఈతని కవిత్వమునందు లక్షణవిరుద్ధము

లైన ప్రయోగములక్కడక్కడఁ గానఁబడుచున్నవి కవనరీతి తెలియుటకయి సీతా విజయమునుండి రెండుపద్యము లిందుదాహరింపఁబడుచున్నవి —

ఉ. పోలశతాననుండు శివపూజయొనర్చుచు నుండి యంతలో
నాలమువార్త కర్ణములయందువినంబడి నుల్కి యుగ్రుఁడై
చాలును దేవపూజయని చారులఁగన్గొని యేమి మత్పురిన్
జాలఁగ నెందఱు గ్గలుగుచందముతోఁచెను జెప్పుఁడంతయున్

ఉ. భూరిరయంబునందొడరి భూసుత కన్నులనెఱ్ఱచేసి యో
రోరి శతాస్య త్రుంగితని యొక్కట బాణసహస్రకోటి తా
నారఁజనీచరేంద్రుతనువందున గ్రుచ్చిన నెత్తురొల్కఁగాఁ
బోరుచు వాఁడు నొవ్వెసఁగెఁ బూచినమోదుగు చెట్టుకైవడిన్

చదువుల-సోమలింగయ్య

ఈకవి మదనసాయకవిలాసమనెడి యైదాశ్వాసముల శృంగారప్రబంధమును రచియించి శ్రీశైలమల్లికార్జునునకంకితముచేసెను ఇతఁడు శైవబ్రాహ్మణుఁడు, గారుత్మతద్యుతి గోత్రుఁడు వేంకటచలమయారాధ్యునకును అన్నపూర్ణమకును పుత్రుఁడు ఇతఁ డే కాలపువాఁడో సరిగాఁ దెలియరాదు ఇతఁడించుమించుగా నూఱుసంవత్సరముల క్రిందట నుండియుండును ఈతని కవిత్వము మృదుమధురపాకమున వెలయుచున్నను నిర్దుష్టమైనది కాదు ఒక్కొక్కయాశ్వాసమునుండి యొక్కొక్కటిచొప్పున నిందుక్రిందనుదాహరింపఁబడినపద్యములనుబట్టి కవియొక్క కవిత్వరీతి కొంతవఱకు తేటపడవచ్చును—

చ. చని శశికాంతసంఘటితచారుసువర్ణవికారసౌధమం
దును నెనలేనిగద్దెపయిఁ దోరముగాఁ గొలువుండి సాధుస
జ్జనపరివారయుక్తుఁడయి సత్యముఁ దప్పక మూఁడులోకముల్
తనదుయశంబుగప్పఁగను దద్దయు రాజ్యముచేయుచుండఁగన్ — ఆ ౧

చ. అని దరిఁజేరి బాలకుని నక్కునఁజేరిచి చెక్కుదోయి ము
ద్దొనరిచి చుంచు దువ్వియు మృదూక్తులు పల్కి కడింది ప్రేమ నె
మ్మనమున నల్లిబిల్లికల మాటికి నల్లుకొనంగ నక్కుమా
రునిముఖచంద్రదర్శనవిలోచనకైరవుఁ డౌచునయ్యెడన్. — ఆ ౨

చ. తెలిహురుమంజిముత్తెములు తీరుగనిల్పిన క్రేవఁ జక్కనౌ
బలువగు కెంపుగుంపుల శుభస్థితకాంతులు చల్లుమేలు క

మ్మలకు నివాళులిచ్చు కనుమచ్చికలున్ జెలువొందఁ దావి పు
వ్వులసర మొక్కకేలనిడి యొప్పుగనప్పురి నేగుచుండఁగన్ — ఆ ౩.

ఉ ఉల్లము చల్లగాఁ గనినయొప్పులకుప్పపయిన్ సుమాస్త్రముల్
వెల్లుగ నేసినట్టి కడు పెద్దవు నీకొకలక్ష్యమా నవో
త్ఫుల్లసరోజలోచనల పొంకమడంచుట మన్మథా ధరన్
లల్లికముక్కకోసి పినతల్లికిఁగమ్మలొసంగనేర్తురే — ఆ ౪

ఉ మారుని గేరు వీనిసుకుమారశరీరము నవ్యచంద్రికా
సారముతీరు హాసము సుసారససారము లౌర కన్నులిం
పారదు గండుతుమ్మెదల బారులనేల్కురులౌర వీని సిం
గారము నీరజాసనునికైన మదిందలఁపంగ శక్యమే — ఆ ౫

తిరుమలబుక్కపట్టణపు చినతాతాచార్యుఁడు

ఈకవి వడ్లమన్నాటి వెంకప్ప సోమయాజులగారి ప్రేరణముచేత విశ్వగుణాదర్శమును పద్యకావ్యమునుగాఁ దెనిఁగించెను ఇతఁడు శ్రీనివాసాచార్యుని పౌత్రుఁడు, వేంకటాచార్యుని పుత్రుఁడు ఇతఁడు నలువది యేఁబదియేండ్ల క్రిందట కృష్ణామండలములో నుండినవాఁడు కృతి ప్రేరకుఁడైన వడ్లమన్నాటి వెంకప్ప సోమయాజుల గారి యజ్ఞమూలముననే కృష్ణామండలములోని వైదికనియోగి బృందములో రండు కక్ష లేర్పడినవి ఈకవియొక్క కవిత్వమునందుఁ గొన్నివ్యాకరణ దుష్టములైన ప్రయోగము లున్నను మొత్తము మీఁద కవనరచన సరసముగానున్నదనియే చెప్పవచ్చును ఆంధ్రవిశ్వగుణాదర్శములోని రెండు పద్యము లిందుదాహరింపఁబడుచున్నవి —

చ ఘనవనభూముల స్మెలఁగి కన్నము వేసి గృహాళివిత్తముం
గొని యటుచనువారి దొంగలనఁగూడునె పొంకులైన వారి లె
క్కను గడుబొంకుపుచ్చి తిదఖర్వధనంబులు దొంగిలింతు రీ
గణకులె దొంగ లీగణనకర్మలనే భజయింతు రీజనుల్

చ సురభితమాలముం గుసుమశోభితసాలము వీక్షణార్హ్యబం
ధురతిలకాతిసాలము విధూతమహాదురితౌఘమూలమున్
సరసరసాలమున్ బనసజాలము మాధవకేళిలోలమున్
బరమగుణాలవాలమును బాయక చూడుము శేషశైలమున్

త్యాగరాజమొదలి.

ఇతఁడు శుద్ధద్రావిడియైనను తెనుఁగు భాషయం దత్యంతాభిమానము గలవాఁడయి యాంధ్రభాషయందుఁ జక్కని పాండిత్యము సంపాదించి పెక్కుగ్రంథములను జేసినవాఁడు. ఇతఁడు చేసినగ్రంథములలో విద్వత్కర్ణామృతమను నామాంతరముగల సుబ్రహ్మణ్యవిజయమనెడి యైదాశ్వాసముల ప్రబంధము ప్రధానమయినది. ఈకవిచే రచియింపఁబడిన పుస్తకములలో ఛందోరత్నాకరమను చిన్నఛందస్సుకూడ ముద్రింపఁబడియున్నది. ఇతఁడు ౧౮౩౦ వ సంవత్సరప్రాంతమునందు జననమొంది యిరువదియైదు సంవత్సరముల క్రిందటఁ గాలధర్మము నొందెను. ఇతఁడు నారాయణమొదలారి కుమారుఁడు. ఈగ్రంథరచనకాలమునం దితఁడు ఇంజనీరింగు డిపార్టుమెంటులో అసిస్టాంటు ఓవరుసీయరుగా నుండెను. ఇతఁడు తాను మొట్టమొదట నాంధ్రభాషాభ్యాసముం జేయుటనుగూర్చి యిట్లు వ్రాసికొనియున్నాఁడు —

"బాల్యంబున ప్రథమం బాంధ్రభాష నభ్యసించుట మనోదర్పణపారదంబు గదా! నాలుగేఁడులు నిండినతోడనే లసదుచ్చారణ సస్యవృద్ధిగోరు మానవహాలికులు జిహ్వావలయంబునకు వాలంబుగా నెంచు నాంధ్రభాష నాకు ప్రథమమం దభ్యాసమయ్యె. సమధికోచ్చారణ లేనిద్రవిడదేశస్థులలో నొకండ నయ్యు నాకలవారికిఁ గలలేమి లేమియయ్యె. సంస్కృత ద్రావిడ హూణ ప్రముఖభాషలనాయాసలభ్యంబులయ్యె."

ఇతఁడు తన చిన్నపౌత్రులకు సహితము పెద్దపేరులు పెట్టి యాత్మస్తుతిని గొంచె యధికముగాఁ జేసికొన్నను, మొత్తముమీఁద నీతని కవిత్వము సలక్షణమయి హృద్యముగా నున్నది. కవితారచనను జూపుటకయి సుబ్రహ్మణ్యవిజయములోని కొన్నిపద్యము లిందుదాహరింపఁబడుచున్నవి —

మ. భువనంబు ల్జడమయ్యె భంగతతులం బొందం బురద్రాతి మెం
డవనత్వంబులు లేక చిక్కె మునిముఖ్యావాసముల్ జంతుసం
ఘవిభల్వారితమయ్యె లోకరమ వీఁకన్వంకలయ్యె న్నవేం
దవభూషా యిఁకనైనఁ గర్బురకులోద్భ్వాతి మాయించవే — ఆ ౧

ఉ. నెమ్మదియల్కఁ గాంతి భయనీతినివల్లనిపల్కు మేనిపైఁ
గ్రమ్మెడి పుల్కలొల్క భయరాగయుచిల్క మరుండు దైవకా
ర్యమ్ముదలంచి మోహనశరంబు కరంబునఁబూని యిక్షుచా
పమ్మునునుంచి వైవఁ దెగువం దివియంగహరుండు వేడుకన్ — ఆ ౨

చ తనకపరాధసంచయ శతంబొనరించిన నోర్చుఁగాని తాఁ
దన నతపాళి నేర్చినమదస్త్రయయుక్తుని నాప్తుఁడైనఁ దు
న్కు నతఁడు గాన దేవతలు పొందినహా రతనిం దదీయులన్
సనయతఁ గూడి తద్వినతిసల్పి సుఖింపుము దానవేశ్వరా — ఆ ౩

ఉ తారల నెన్నవచ్చు నలదైత్యబలేశుల నెన్నరాదు కాం
తారతృణాళి నెన్ననగుఁ దచ్చతురంగబలంబు నెన్నరా
దౌర పయోధియం దిసుక నారసి యెన్నఁగవచ్చుఁ దద్బలో
దారమహాయుధాంబక కదంబము నెన్నఁగరాదు బ్రహ్మకున్ — ఆ ౪

మ ఘనమాయావులు నిత్యదంచలులు నిష్కాముల్ స్వకార్యానుకూ
లనవోపాయవిధిజ్ఞు లస్థిరమృషాలాపుల్ కృపాశూన్యు లెం
దునుఁ బుంపర్యులు దేవదేవు లెపుడున్ దుర్వారసంపత్సమా
ర్తనితాంతాంధులు పల్కనేల మగవారిన్నమ్మఁగావచ్చునే — ఆ ౫

కరాలపాటి - రంగయకవి

ఈకవి భూపాలపురీమాహాత్మ్యము, కవిజనమనోహరము, అను రెండు పద్యకావ్యములను రచించెను ఇతఁడు వైష్ణవవైశ్యకుల సంజాతుఁడు ఇతఁడు ౧౭౧౪ వ సంవత్సరమున జననమొంది ౧౭౮౩ వ సంవత్సరమునందుఁ బరమపదము నొందెను ఇతఁడు చెన్నపురిలోఁ గొంతకాలము పచ్చప్పగారి పాఠశాలయందును గొంతకాలము రాజధానీశాస్త్రపాఠశాలయందును నాంధ్రపండితుఁడుగానుండెను మొట్టమొదట నాంధ్రభారత భాగవత రామాయణములను లేఖకప్రమాద జనితదోషరహితములుగాఁ బరిష్కరించి ముద్రింపించిన దితఁడే ఇతఁడు తనతండ్రిని రామకవియని పేర్కొనుటయేకాక తనతాతయైన నారాయణసూరికూడ కావ్యరచనమొనర్చి కర్ణాటరాజులను మెప్పించినట్లు భూతపురీమాహాత్మ్యమునం దీక్రందిపద్యములతోఁ జెప్పియున్నాఁడు —

ఉ పాయక యేమహామహుని భవ్యవచోగరిమం బశేష భూ
నాయకగోష్ఠి సత్కవిజనంబులచే ననిశంబు వర్ణితం
బై యనవద్యతంబరఁగు నాగుణశాలి కరాలపాటి నా
రాయణసూరిమౌళి దనరారె సుధీజనపద్మహేళియై

మ సకలార్యస్తవనీయభవ్యకవితాసంప్రీతకర్ణాటభూ
పకులాధీశ్వరదత్తమత్తగజశశ్వద్దానధారాసము
త్సుకరోలంబకదంబఝాంకరణవచ్ఛుంభద్గృహప్రాంగణుం
డకలంకాశయుఁ డమ్మహాకవికులాఢ్యుఁడుండు సామాన్యుఁడే

ఈకవి భూతపురీమాహాత్మ్యములో మూడాశ్వాసములు రచియించు నప్పటికే యవసానకాలము సంప్రాప్తమయినందున గ్రంథము ముగియలేదు ఈతని కవిత్వము నిర్దుష్టమయి మృదుమధురపదభూయిష్ఠమై రసవంతముగా నున్నది అయినను వ్యతిరేకక్త్వార్థకము మాత్రము గ్రంథమునం దక్కడక్కడ ద్రుతప్రకృతికముగాఁ బ్రయోగింపఁబడి యున్నది శైలి తేటపడుటకయి యీతని గ్రంథములనుండి కొన్ని పద్యము లిందుదాహరింపఁబడుచున్నవి —

కవిజనమనోహరము

ఉ. పోయెఁగదే నసుంగడచి పోటరియై యదేవాఁడు రారె రా
రేయని నారుఁ దానును సమిద్ధరయంబున వెంటనంటి య
గ్గాయకపుంగవుం గదిసి గట్టిగఁ బట్టుకొనుండు నెమ్మెయిం
ద్రోయఁగ లేక చిక్కువడె దుష్టనిశాటులనోర్వ శక్యమే

ఉ. అక్కటికంబులేని దనుజాన్వయజాతుఁడ వయ్యు నాఁకటన్
స్రుక్కుచు ధార్మికత్వము విశుద్ధమనోగతిఁ బాయలేక న
న్నెక్కుడు ప్రీతితో ననిచి తీయుపకారము నీసుశీలముం
దక్కొరులందుఁ గల్గునె బుధప్రియవర్తన నీకుఁదక్కఁగన్

భూతపురీమాహాత్మ్యము

ఉ. జారులు లేరు వెదకోనఁ జారులకాని యనారతం బనా
చారులు లేరు తత్త్వసువిచారులకాని సరోషభీషణా
కారులు లేరు నిచ్చలుపకారుల కాని విమర్శచేయఁగాఁ
బౌరులలోన నమ్మనుజపాలధరాపరపాలనంబునన్ — ఆ ౧

ఉ. ఈశ గిరీశ నేరమి సహింపుము డింపుము రోషమ ప్రతీ
కాశము నీమహత్త్వ మెఱుఁగం దగువారము కాము సత్కృపా
పేశలదృష్టిఁ గన్గొను మపేతకళంకులఁ జేయుమయ్య లో
కేశశరణ్య దీనులము హీనుల మెంతటివార మల్కకున్ -- ఆ ౨

ఉ. అమ్మునివర్యభార్య వినయమ్ము భయమ్ముఁ బ్రియమ్ము నెప్పుడున్
నెమ్మది నందడింప మగనిం బరిచర్యలఁ దృప్తుఁ జేయుచున్
సమ్మదమారఁగా నతిథిసంఘముఁ దన్పుచు దేవతావితా
నమ్ముల భక్తిఁగొల్చుచు గుణమ్ములఁ సాధుగణమ్ము లెన్నఁగన్ — ఆ

సంపూర్ణ సూర్యగ్రహణము

ఈ నెల ౨౨వ తేదిని మనభరతఖండమునఁ గలిగిన సంపూర్ణ సూర్యగ్రహణమును దీనింజదువువారి నేకులు చూచియుండవచ్చును మన చెన్నపురి రాజధానియందు సంపూర్ణ సూర్యోపరాగము కలుగక పోయినను, ఇతర రాజధానులలోని యుత్తరప్రదేశముల యందు పూర్ణగ్రహణము కలిగినది ఈ చెన్నపురిలో పగలు ౧౧ గంటల ౪౪ నిమిష ములకు గ్రహణమారంభమయి, ౧ గంట ౨౩ నిమిషములవఱకును హెచ్చి, క్రమక్రమ ముగా తగ్గిపోయి ౨ గంటల ౪౮ నిమిషములకు శుద్ధమోక్షమయినది ఇక్కడ సహి తము సూర్యబింబములో ముప్పాతికకంటె నధికభాగమే చంద్రబింబముచేత నాచ్ఛా దింపఁబడినది ఈ గ్రహణమును శోధించి సూర్యునిగూర్చిన నూతనాంశములను కని పెట్టుటకయి యమెరికాఖండమునుండియు, యూరపుఖండములోని యింగ్లండు మొదలైన దేశములనుండియు, జపాను దేశమునుండియు, సుప్రసిద్ధులయిన జ్యోతిశ్శా స్త్రజ్ఞుల నేకులు వివిధములైన దూరదర్శక యంత్రములను వెంటఁగొని మనదేశమునకు వచ్చియున్నారు వీరు కనుఁగొన్న విషయములు ముందు కొన్నిమాసములకుఁగాని ప్రక టింపఁబడవు

గ్రహణమును పరీక్షించుటకయి యీ దేశమునకు వచ్చిన శాస్త్రివేత్తల నేకులు విజయదుర్గమునకు పోయియుండిరి అక్కడ ప్రాతఃకాలమున కొంతమబ్బు క్రమ్మి యున్నను, ప్రొద్దెక్కిన కొలఁదిని మేఘావరణము తొలఁగిపోయి యాకాశము స్వచ్ఛ మయి సూర్యబింబము సంపూర్ణకాంతితో వెలుఁగఁజొచ్చెను ప్రాతఃకాలమునఁ గొంతయెండయెక్కినతరువాత భూతదర్పణముతోఁ జూచినవారికి రెండు పెద్దమచ్చలును మూఁడుచిన్నమచ్చలును సూర్యబింబమునందు స్పష్టముగాఁ గానఁబడెను ఇట్లుచూచు చుండఁగా ౧౧ గంటల ౧౨ నిమిషముల ౩౧ లిప్తలకు గ్రహణమారంభమయ్యెను స్పర్శయారంభమయినతోడనే యెల్లవారును మసిపూసిన యద్దములతో చూడమొదలు పెట్టఁగా, ప్రకాశమానమయిన సూర్యబింబముయొక్క యొక్కప్రక్కను కాంతిహీన మైన నల్లని నెలవంక పొడకట్టి యంతకంతకు వ్యాపించి ప్రభాకరుని ప్రభను మాయింపఁ దొడఁగెను పూర్ణగ్రహణము దృశ్యమగు రేఖననుసరించి పోడుగునను విజయదుర్గ ము మొదలుకొని యుత్తరమున పేషావరు వఱకును జ్యోతిషికులు నూటయేఁబదిమంది యక్కడక్కడనిలిచి తమతమ దూరదర్శకయంత్రములతో సూర్యబింబమును సంశో ధించుచుండిరి పండ్రెండుగంటలపావు అగునప్పటికి గాఢాంధకారము క్రమ్మకపోయి

నను చీకటిమబ్బువేసి నట్లుగానుండి ప్రదోషకాలమువలె నుండెను ఆచిమ్మచీకటిలో కాటుకవలె కటికినలుపుగల చంద్రబింబమును దానిచుట్టును కాంతిచక్రమును దర్శనీయముగానుండెను ఈ కాంతిచక్రము పయివైపున సన్నముగాను క్రిందివైపున వెడల్పుగాను ఉండెను, ఆ కాంతిచక్రమున కెడమవైపున అధోభాగమునందు నెత్తురువలె నెఱ్ఱగానున్న కిరణమొక్కటి పయికి దీర్ఘముగా పొడుచుకొని యుండెను గ్రహణము పూర్ణమయినక్షణమునందు ముత్తైపుఛాయతో నాలుగుమొనలు చుట్టును వ్యాపించియున్న యంధకారములోనికి నిట్టపొడిచియుండెను అప్పుడు దానికి దక్షిణమున శుక్రబింబము చీకటిరాత్రులయందు ప్రకాశించునట్లు ప్రకాశించుచుండెను, దానికి క్రిందుగా అంగారకగ్రహము స్ఫుటముగాను, మూడునక్షత్రము లస్పష్టముగాను దృశ్యములయ్యెను కాకులు కావుకావని కూయుచు చెట్లుచేరఁజొచ్చెను ఇక్కడకు వచ్చినవారిలో సర్ నార్కర్ గారు డాక్టరులాక్యర్ గారు మొదలయిన జ్యోతిశ్శాస్త్రప్రవీణులయిన ప్రముఖులనేకులుండిరి గ్రహణసమయమునందు ఛాయాపటములనేకములు తీయఁబడినవి, దూరదర్శకయంత్రములతోను రూపదర్శకయంత్రములతోను పెక్కుశోధనలుచేయఁబడినవి

గ్రహణమును పరీక్షించుటకయి యనేకులు పోయియుండిన యింకొకస్థలము జ్యూరిసుగ్రామము ఈగ్రామమింతకుఁ బూర్వ మనామకమయినదైనను, ఈగ్రహణమూలమున దీనికిఁగొంత ప్రసిద్ధివచ్చినది ఖండాంతరములనుండి వచ్చిన జ్యోతిశ్శాస్త్రనిపుణులుగాక గ్రహణసందర్శనాపేక్షచేత మన చెన్నపురిరాజధాని నుండియు బొంబయిరాజధాని నుండియు ప్రముఖులు పలువురీగ్రామమునకుఁబోయిరి గ్రహణదినమున నాగ్రామమునకు సాధారణముగా నయోమార్గమున వచ్చుచుఁబోవుచుండు పొగబండ్లలోవచ్చిన మనుష్యులుగాక విశేషముగా నడిపింపఁబడిన యనిమిది ధూమశకటపంక్తులలో బొంబయినుండియు చెన్నపురినుండియు బరోడానుండియు హైదరాబాదునుండియు ప్రముఖులు గుంపులు గుంపులుగా వచ్చిచేరిరి కుటుంబసహితముగా మన చెన్నరాజధాని గవర్నరుగారును, బరోడాగాయకవారుగారును, ఇక్కడికే విజయంచేసిరి పునానగరమునుండి ప్రొఫెస్సరునైగంవాలాగారును, కాలిఫోర్నియానుండి ప్రొఫెస్సరుకాంబెలుగారును, ఇతరజ్యోతిశ్శాస్త్రనిపుణులనేకులును గ్రహణపరీక్షనిమిత్తమిచ్చటకు వచ్చియుండి గుడారములు వేసికొని మహోన్నతములయిన తమ దూరదర్శకయంత్రముల ననుకూలస్థలములలో స్థాపించియుండిరి గ్రహణము సంపూర్ణమయినప్పుడు విజయదుర్గములో కానఁబడినదానికంటె నెక్కువవింతలేవియు నిక్కడ కానఁబడలేదు ఇక్కడను కాకులఱుచుచు చెట్లమీఁద నిజగూండ్లను చేరఁజొచ్చెను,


గ్రామమునందు నక్కలు మొఱుగసాగెను, ఒకనక్క సహితము పొలములోనుండి వెడలి వచ్చి కూయనారంభించెను ఇక్కడనుండిన యొకగొప్ప విశేషము ముప్పదిమూడడుగుల యెత్తుగల మహాద్భుతమయిన దూరదర్శకయంత్ర మొకటి కాంబెలుదొరచేత తేఁబడినది ఈయంత్రములోపలనే పరీక్షకుఁడు కూరుచుండి కాంతిచక్రము తనంతనే యాదర్శకఫలకముమీఁద ముద్రింపఁబడుచుండఁగాఁ జూడవచ్చును ఇదిగాక యిటువంటి యంత్రము ప్రపంచములో నింకొకటిలేదు ౧౮౬౮ వ సంవత్సరమున సూర్యగ్రహణ సమయమునందు ఛిల్లీనగరములో తేజశ్చిత్రకముయొక్క ఛాయారూపమును తీసినదీ యంత్రముతోనే ఇక్కడసహితము సూర్యబింబము చంద్రబింబముచేత పూర్ణముగా కప్పఁబడినప్పుడు చుట్టును కాంతిచక్రము కానఁబడి జాతికెంపులను బోలినయొట్టిని శిఖరములందందు పైకిలేచుచుండఁగా నాలుగువైపులను ముత్యపు నిగ్గుగల నాలుగుకిరణములు బహుదూరము వ్యాపించియుండెను ఆకిరణములు సూర్యబింబమునుండి మూఁడులక్షలమైళ్లకంటె నధికదూరమువ్యాపించెనని జ్యోతిశ్శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు మనమెంతో పెద్దదనుకొనుచుండెడి యీభూగోళమునకంటె పదుమూఁడులక్షల రెట్లు పెద్దదయి తొమ్మిదికోట్ల యిరువదిలక్షలమైళ్ల దూరములోనున్న మహాజ్యోతిర్మండలమునుండి వెలువడెజ్వాలలు నూఱులకొలఁదియు వేలకొలఁదియు మైళ్లు యెత్తునకులేచుచుండునని తలఁచుకొనుట మనస్సునకే యెంతోయద్భుతజనకముగానుండును

ఈసందర్భమున గ్రహణములు కలుగువిధమునుగూర్చి కొంతవివరించుట యప్రస్తుతము కానందున ముఖ్యముగా సూర్యగ్రహణము సంభవించుక్రమమును జ్యోతిశ్శాస్త్రసంగ్రహమునుండి యిందుఁజేర్చుకొనుచున్నాము

నిరాధారమయిన యాకాశమునందు సూర్యునిమధ్యగా నుంచుకొని చుట్టును మండలాకారముగా తమతమ గతిభేదములనుబట్టి గ్రహములు సంచరించుమార్గములు కక్ష్యలనఁబడును, సూర్యునిచుట్టును తిరిగెడు ప్రధానగ్రహములలో మనభూమి యొకటి, చంద్రుఁడు భూమినిమధ్యగా నుంచుకొని మనభూమిచుట్టును తనకక్ష్యలో తిరిగెడి యుపగ్రహము, గ్రహసంచారమునుబట్టి చంద్రబింబము సూర్యునికిని భూమికిని మధ్యగావచ్చుదినము అమావాస్య, భూమండలము సూర్యునికిని చంద్రునికిని మధ్యవచ్చుదినము పూర్ణిమ

గదిలో మధ్యభాగమునందు పెట్టఁబడిన దీపము తనకాంతి నన్నిప్రక్కలను వ్యాపింపఁజేయునట్లే యాకాశమధ్యముననున్న స్వయంప్రకాశమగు సూర్యబింబము తన తేజస్సును సమస్తదిశలయందును ప్రసరింపఁజేయును దీపమువెలుతురున నొకవస్తువును పెట్టినప్పుడు దానివెనుకప్రక్కను నీడకలుగుటయు నీడలో పెట్టఁబడిన


యేవస్తువును ప్రకాశింపకుండుటయు మన కనుభవసిద్ధములే కదా? అంతేకాక పగలు సూర్యకిరణములు స్వప్రకాశములు కాని వృక్షాదులమీఁద పడినప్పుడు వాని వెనుక ప్రక్కను కొంత దూరమువఱకును నీడ వ్యాపించుచుండుటయు, ఆనీడలోనికి దీపమువంటి స్వయంప్రకాశముగు పదార్థముగాక తేజోవిహీనమయి సూర్యకాంతివలననే శోభిల్ల వలసిన యేవస్తువైనను వచ్చుట తటస్థించినప్పు డది నీడయొక్క పరిమాణమును బట్టి పూర్ణముగాఁగాని కొంతవఱకుఁగాని కాంతిహీనమగుచుండుటయు, మనము చూచుచునేయున్నాము సూర్యగ్రహణ సమయమునందు వృక్షాదుల నీడలోనున్న పదార్థమునకు వచ్చిన యవస్థయే మనభూమికిని సంభవించును సూర్యగ్రహణమనఁగా సూర్యకాంతి మనపయిని సోఁకకుండునట్లు నడుమ చంద్రబింబమడ్డము వచ్చుటయే కాని వేఱేమియుఁగాదు మనము వాసముచేసెడి యీభూమండలమునకును బహుదూరమున నున్న సూర్యమండలమునకును నడుమను తిరుగుచుండు చంద్రుఁడు భూమిలో నుండువారికి సూర్యునిఁ గనఁబడకుండఁ జేయఁదగిన స్థానమునకు వచ్చునప్పు డెల్లను సూర్యగ్రహణము కలుగును అప్పుడు సూర్యబింబమధ్యస్థానమును చంద్రబింబ మధ్యస్థానమును సరిగాఁ గనిపింపఁదగిన ప్రదేశములయందుండువారికి సూర్యబింబము పూర్ణముగాఁ గనఁబడక పోవును భూమిచుట్టును తిరుగునప్పుడు తనగలనిబట్టి చంద్రుఁడు నెలకొకసారి యమావాస్యనాఁడు సూర్యునికిని భూమికిని మధ్యవచ్చుచుండుట తటస్థించును అయినను చంద్రకక్ష్య భూకక్ష్యతో సమక్షేత్రమునందుండక కొంచెము వంపుగానున్నందున ప్రత్యమావాస్యనాఁడును రాక యెప్పుడెప్పుడుమాత్రమే చంద్రబింబము భూసూర్యులకు సమసూత్రమునందు వచ్చుట తటస్థించును అట్లు తటస్థించునప్పుడు చంద్రబింబము సూర్యబింబమున కడ్డుపడి సర్వమునుగాని కొంత భాగమునుగాని మఱుఁగుపఱిచి దానికాంతి భూమిపైకి రాకుండ నిలిపి గ్రహణమును కలిగించును సూర్యునియొక్కయు చంద్రునియొక్కయు భూమియొక్కయు కేంద్ర



ములు మూడును సరిగా సమసూత్రమునందుండుట తటస్థించెనా, సంపూర్ణ సూర్య
గ్రహణము కలుగును, సమసూత్రమునందుండక కొంచెము హెచ్చుతగ్గుగా నుండుట
తటస్థించెనా, చంద్రచ్ఛాయయొక్క పరిమితికి తగినట్లు పార్శ్వగ్రహణము కలుగును
ఈప్రక్క పటమునుబట్టి గ్రహణము పట్టురీతి మఱింత స్పష్టపడవచ్చును


ఈపటములో కుడివైపుననున్న తెల్లబింబము (S) సూర్యుఁడు, నడుమనున్న చిన్న
బింబము (M) చంద్రుఁడు, ఎడమప్రక్కనున్న పెద్దగోళము (E) భూమి ఇందు కాంతియుత
మయిన సూర్యబింబముయొక్క కాంతిచేతి స్వప్రకాశములుకాని చంద్రునియొక్కయు
భూమియొక్కయు నీడ లెడమవైపునకు వ్యాపించియున్నవి ఈనీడలలో నడుమ
మున తేఱి దట్టమయియున్నది ఛాయయనియు, ఛాయ కుభయపార్శ్వములయందును
పలచగానున్నది ఖండచ్ఛాయయనియు, చెప్పఁబడును ఛాయ మిక్కిలి సాంద్రమయిన
దగుటచే దానిలోఁ బ్రవేశించిన ప్రతివస్తువును పూర్ణముగా చీఁకటిక్రమ్ముకొన్న
దగును, ఖండచ్ఛాయ పలచనిదగుటచేత దానిలోఁ బ్రవేశించిన పదార్థము కొంతవఱకె
చీఁకటి క్రమ్ముకొన్నదగును సూర్యగ్రహణ సమయమునందు సరిగా ఛాయలోనుండు
వారికి పూర్ణగ్రహణము కలుగును, ఖండచ్ఛాయలో నుండువారికి పక్షగ్రహణము
మాత్రమే కలుగును సూర్యబింబమునకంటె చంద్రబింబము కొంచెము పెద్దదిగా కనఁ
బడినప్పుడు సంపూర్ణసూర్యగ్రహణమును, కొంచెము చిన్నదిగా కనఁబడినప్పుడు
కంకణ సూర్యగ్రహణమును కలుగును. ఇట్లుచెప్పినచో నేకబింబ మొకప్పుడు
పెద్దదిగా కనఁబడుటయు మఱియొకప్పుడు చిన్నదిగా కనఁబడుటయు నెట్లు సాధ్య
మగునని కొందఱికి శంకతోఁచవచ్చును ప్రతివస్తువును సమీపమున నున్నప్పుడు
పెద్దదిగా కనఁబడుటయు దూరమునకు పోవుకొలఁదిని చిన్నదిగా కనఁబడుచుండు
టయు నెల్లవారికిని ప్రత్యక్షానుభవముగల విషయమే గ్రద్దలు మొదలయినపక్షు
లాకాశమున పయికెగిరినకొలఁది నంతకంతకు చిన్నవగుచుండుటయు, క్రిందికిదిగిన
కొలఁది నంతకంతకు మరల పెద్దవగుచుండుటయు, చూడనివారెవ్వరుందురు? సూర్యుఁడు
తుంగోచ్చమునందును చంద్రుఁడు నీచోచ్చమునందును నుండునప్పుడు సూర్యగ్రహణము
సంభవించినపక్షమున, సూర్యబింబము చిన్నదిగాను చంద్రబింబము పెద్దదిగాను కనఁ
బడి సంపూర్ణసూర్యగ్రహణ మగును, సూర్యుఁడు నీచోచ్చమునందును చంద్రుఁడు
తుంగోచ్చమునందును ఉండునప్పుడు సూర్యగ్రహణము సంభవించినపక్షమున, సూర్య
బింబము పెద్దదిగాను చంద్రబింబము చిన్నదిగాను కనఁబడి కంకణసూర్యగ్రహణమగును
పయినిజెప్పినట్లు భూమియొక్కయు చంద్రునియొక్కయు కక్ష్యలు సమక్షేత్రము
నందున్నపక్షమున నిరువదితొమ్మిదిదినముల కొక్కొక్కపర్యాయము ప్రత్యమావాస్య
నాఁడును సూర్యగ్రహణములు కలుగుచుండవలసినదే కాని, చంద్రకక్ష్య భూకక్ష్య

కయిదుభాగలు ఎంపుగానున్నందున సంపాతసమయమునందు చంద్రబింబము తలుచుగా సూర్యబింబమునకు పయినిగాని దిగువనుగాని పోవుటచేత గ్రహణము తప్పిపోవుచుండును గ్రహణారంభకాలము స్పర్శకాలమనియు, బింబము పూర్ణముగా కనఁబడకుండు కాలము మీలనకాలమనియు, మరల బింబదర్శన మారంభమగుకాలము ఉన్మీలనకాలమనియు గ్రహణాంత్యకాలము మోక్షకాలమనియు, చెప్పఁబడును చంద్రబింబముయొక్క దృశ్యమానమైన వ్యాసము సూర్యబింబముయొక్క దృశ్యమానమైనవ్యాసమునకంటె పెద్దదిగానున్నప్పుడు పూర్ణగ్రహణమును, చిన్నదిగానున్నప్పుడు కంకణగ్రహణమును పట్టునని చెప్పఁబడెనుగదా ఈక్రిందిపటమునఁ జూపఁబడినట్లు కంకణ



భూమి చంద్రుఁడు సూర్యుఁడు

సూర్యగ్రహణమునందు చంద్రచ్ఛాయభూమివఱకును వ్యాపించుటకు చాలక నడుమనే యడఁగిపోవును భూసూర్యులతో సరిగా సమకక్ష్యయందుండక చంద్రబింబ మేదోయొక పార్శ్వమునకుఁ గొంచెము తొలఁగి సూర్యబింబములోఁ గొంతభాగమును మాత్రమే యాచ్ఛాదింపఁగలిగి నప్పుడు పార్శ్వగ్రహణముపట్టును పార్శ్వగ్రహణమునందును కంకణ గ్రహణమునందును సూర్యబింబ మగపడు రూపమీక్రిందిపటమునఁజూపఁబడియున్నది—




ఇందెడమవైపుననున్నది పార్శ్వగ్రహణము పార్శ్వగ్రహణమునందు చంద్రబింబముచేత సూర్యబింబము కొంతభాగముమాత్రమే కప్పఁబడుననియీవఱకే తెలిసికొని

యున్నారుగదా? అడ్డమువచ్చెడు చంద్రుని భాగముయొక్క పరిమాణవిశేషమునుబట్టి యీపార్శ్వగ్రహణములు చిన్నవిగానో పెద్దవిగానో నానావిధపరిమాణములుకలవిగా నుండవచ్చును కుడివైపుననున్నది కంకణగ్రహణము ఈకంకణగ్రహణమునందించుమించుమగా సూర్యబింబముమఱుఁగుపడి చుట్టును సన్నముగా వజ్రకంకణమువలె కాంతివలయమును గలదయియుండును అప్పుడు సూర్యచంద్రబింబములయొక్క కేంద్రములు సమసూత్రమునందున్నను, చంద్రునియొక్క భాసమానవ్యాసము సూర్యునియొక్క భాసమానవ్యాసమునకంటె కొంచెము చిన్నదైనందున చంద్రబింబము సూర్యబింబమునంతను పూర్ణముగా మాటుపఱుపఁజాలక నడిమిభాగముమాత్రము కప్పివేసి చుట్టును తేజోవలయము కనఁబడుటకవకాశమిచ్చును సూర్యుఁడు భూమికిమిక్కిలిసమీపమునందున్నప్పుడనఁగా నీచోచ్చమునందున్నప్పుడు సూర్యునివ్యాసము ముప్పదిరెండుభాగలుగాకనఁబడును, చంద్రుఁడుభూమికిమిక్కిలిదూరమునందున్నప్పుడనఁగాతుంగోచ్చమునందున్నప్పుడు చంద్రునివ్యాసము ఇరువదితొమ్మిదిభాగలుగాకనఁబడును సూర్యబింబము మిక్కిలి పెద్దదిగాను చంద్రబింబము దానికంటె చిన్నదిగాను కనఁబడెడి యిటువంటి సమయములయందు గ్రహణముపట్టి సూర్యచంద్రుల కేంద్రములు భూమితో సమసూత్రమునందుండుట తటస్థించినపక్షమున, అది కంకణగ్రహణముగా నుండును అట్లుగాక సూర్యుఁడు భూమికిమిక్కిలిదూరమునందున్నప్పుడనఁగా తుంగోచ్చమునందున్నప్పుడు సూర్యుని వ్యాసము ముప్పదియొక్కభాగలుగా నుండును చంద్రుఁడు భూమికిమిక్కిలిసమీపమునందున్నప్పుడనఁగా నీచోచ్చమునందున్నప్పుడు చంద్రునివ్యాసము ముప్పదిమూడుభాగలుగానుండును చంద్రబింబము మిక్కిలి పెద్దదిగాను సూర్యబింబ మంతకంటె చిన్నదిగాను కనఁబడెడి యిటువంటిసమయములయందు గ్రహణముపట్టి సూర్యచంద్రుల కేంద్రములు భూమితో సమసూత్రమునందుండుట తటస్థించినపక్షమున, అది సంపూర్ణ సూర్యగ్రహణమగును

చంద్రుఁడు పశ్చిమదిశనుండి ప్రాగ్దిశకు సంచరించుచుండునుగాన, ప్రతిసూర్యగ్రహణమునందును సూర్యబింబమునకు పడమటివైపున స్పర్శయు తూర్పువైపున మోక్షమును కలుగును చంద్రునియొక్క గతివేగమునుబట్టి యెప్పుడును సంపూర్ణసూర్యగ్రహణమయిదునిమిషములకంటె నధికకాలముండదు ఆయైదునిమిషములలోనే లోకమంధకారబంధురమయి పిఱికివారిమనస్సులలో నానావిధములైన భీతులను పుట్టించును అట్టి సంపూర్ణ సూర్యగ్రహణమునందును సూర్యునిచుట్టును మందమయిన తేజోమండలము కానఁబడును, అట్లు కనఁబడెడు తేజోమండలము కాంతివృత్తమనఁబడును

సంపూర్ణ సూర్యగ్రహణముయొక్క రూపమీక్రిందిపటమునఁ జూపఁబడియున్నది—



సూర్యబింబము పెద్దదిగాను చంద్రబింబము చిన్నదిగాను ఉన్నప్పుడు, చిన్న చంద్రబింబము తనకంటె ననేకగుణములు పెద్దదయిన సూర్యబింబము నెట్లు పూర్ణముగా మఱుఁగుపఱుపఁగలుగునని యెవ్వరైనను శంకచేయవచ్చును అట్టివారు సూర్య చంద్రబింబములయొక్క పరిమాణమునుమాత్రమేకాక వానిదూరములనుసహితి మాలోచింపవలయును సమీపమునందున్న చిన్నవస్తువు దూరమునందున్న పెద్దవస్తువును సహితముమఱుఁగుచేయఁగలుగును ఒక్క రూపాయను మనకంటికడ్డముగా సమీపమునఁబెట్టుకొన్న పక్షమున, అది యొక గొప్పయింటినైనను మన దృష్టిపథమునుండి మఱుఁగుపఱుపఁగలుగును, దానినే కంటికిదూరమునఁ బెట్టినపక్షమున, అప్పుడది యాయింటియొక్క నాలుగు పెంకులనైనను మఱుఁగుపఱుపఁజాలకుండును ఆప్రకారముగానే పరిమాణమునందు చిన్నదైయైనను రెండులక్షల నలువదివేల మైళ్లదూరములోనున్న చంద్రబింబము తొంబదియొక్క కోట్లమైళ్లదూరములోనున్న పెద్దసూర్యబింబమును పూర్ణముగామాటుపఱుపఁగలుగుటయొక వింతకాదు ఇంతేకాక సూర్యబింబవ్యాసము చంద్రబిబవ్యాసమునకంటె నన్నూటపదిరెట్లు పెద్దదయినను, ఈభూమికి చంద్రుఁడుండు దూరమునకంటెసూర్యుఁడుండుదూరము నన్నూఱుమడుఁగు లధికముగా నుండుటవలననే మనదృష్టికి సూర్యబింబమును చంద్రబింబమును కొంచె మెక్కువతక్కువగా తుల్యప్రమాణము కలవిగా కనఁబడుచున్నవి సూర్యగ్రహణమునందుఁ గలిగెడు చంద్రచ్ఛాయయెప్పుడునుభూమిమీఁద పదునైదామడల వెడల్పుకంటె నధికదూరము వ్యాపింపనందున, అంతవెడల్పుగల ప్రదేశములో నుండువారికేగాని యితరులకు సూర్యగ్రహణము కనఁబడదు

ఉ. ఎచ్చటినుండి వచ్చితి విదేమి ద్విజోత్తమ నీమదిన్ భయం
బచ్చుపడంగ నున్నయది యాక్వలనెంలటె కార్యమయ్యెనీ
వచ్చుట పెద్దలెల్ల నిటువచ్చుటగావున నన్నపాపముల్
పుచ్చుక ముం నివాసమునఁబొంది వనంబునలంకరింపవే ౧౬౩

వ. అనినవిని చిత్రాంగుం డిట్లనియె ౧౬౪

గీ. వెంటవిడువక లుబ్ధకవిరుఁడొకఁడు। సారసుపువచ్చి నామీఁదఁ జలముకొన్న
నటనుండికవచ్చితి నిచట మీకు। విందనయన్న నామిత్రమందరుండు ౧౬౫

క. మాకంటె నీవుఁ జుట్టము। నీకాననమంగుఁగలుగ రిది నియిలుగాఁ
గైకొని నివుము నీవనఁ। జేకొని బహుకాల మధిపసేంచినపిదపన్ ౧౬౬

ఉ. అంగద నొక్కనాఁడు ప్రియ గూఁగ మేఁతకు దూరమేగి చి
త్రాంగుఁడు రాకచిక్కుటయు నవ్వరి నిద్దురఁజెంద నొందన
య్యంగితి మంత్రుగో సెగిఁగ యేపున వాయసమేగి కాంచ వ
గాంపని వాగురి నిమురితాంఘ్రిని వారణం దు నొక్కచోన్ ౧౬౭

క. కనిలుబ్ధుపంచుఁడు డెగ్గఱ। మునుకొని కన్నీరుదొరుఁగ మాల భ్రాంతిన్
దనమేన దుంఖవహ్ని గ। గవులఁగ నిట్లనియెఁ బలుకు కారుణ్యమునన్ ౧౬౮

ఉ. ఒక్కని వేఁడఁబోవు మఱియొక్కని చేటున కయ్యకోవు వే
రొక్కనినొక్కు కాఁపడనోల్లవు మాలవిభాతి నర్థయుం
జిక్కుట నీకునుం దృణము నాని యుపాంతము నాంతరంబునన్
మిక్కిడు నీకు నిట్టి యుపమాయ మానము లప్పఁజేసెనే ౧౬౯

వ. అని మఱియు ననేకప్రకారంబుల నమ్మృగంబు నుద్దేశించి వగచుచు వాయస
పతి వెండియు నిట్లనియె ౧౭౦

క. ఈవంక కేలవచ్చితి। వేవెరవునఁ దగులువడితి వింకిట మనకుం
గావలయు కర్జమెయ్యది। నావుడు నాతనికి హరిణనాథుండనియెన్ ౧౭౧

గీ. అనఘ వేఁటకాని కగపడ్డననుఁగావ। నీకుఁగడిఁది వాఁడు రాకమున్న
చని హిరణ్యకునకు సకలంబు నెఱిఁగించి। తోడుకొని రమ్ము పలుకులుడిగి వేగ ౧౭౨

వ. అనినంగాని మ్ముని లఘుపతనుం డుడువీధి కెగసి యచ్చెరితగతిం జని మిత్ర
మందర హిరణ్యకులకుఁ జిత్రాంగుం డురిఁబడుట తేటపడంజెప్పి హిరణ్యకుం
దోడ్కొనిపోయినం జిత్రాంగునింజూచి హిరణ్యకుండిట్లనియె ౧౭౩

క. మతిమంతుఁడైన నీవి। ట్లెతిరుని ప్రియఁ దగులువడితి విదుర్దశకుం
గతమేమియనిన నాతం। డతనికి నిట్లనియెఁ జంచలాక్షుండగుచున్ ౧౭౪

క. మాటాడఁదగదు మనమి । చ్చోటను లుబ్ధకుఁడువచ్చి చూడకము న్నీ
పాటం దగిలినయురుల । న్వీటింబుచ్చంగఁదగు ననింద్యచరిత్రా ౧౮౫

వ. అనుటయు హిరణ్యకుండు ౧౮౬

గీ. నీకుశుభముగోరి నీసమీపమునకు । వచ్చినాఁడఁగాన వలదుభయము
చెప్పుమన్న నపుడు చిత్రాంగుఁడిట్లను । నాహిరణ్యకునకు నర్థితోడ ౧౮౭

క. మునుమోసపోయి యప్పుడు । కనుఁగాంక తగులువడితిఁ గడవఁగవశమే
మనుజుండు దైవకృతముల । ననుటయు నదియెట్టిదనిన నాతనికనియెన్ ౧౮౮

ఉ. ఎంతటివారికైన మహినింతటివార మనంగ రాదు మా
కెంతటి బుద్ధిమంతులకు నింతలవస్థలనంగరాదు జ
న్మాంతరకర్మవాసనలయందు శుభాశుభముల్ గ్రమంబునన్
వింతలె బుద్ధిమంతులు వివేకమునం బరికించి చూచినన్ ౧౮౯

వ. కావున నిందులకుం జింతిలవల దాకర్ణింపుము ౧౯౦

సీ. తలిగర్భమున నాఱునెలలైన నుదయించి యొకనాఁడు మూఁకయైయున్నయట్టి
మట్టపుబాలిలో నిట్టలంబగువేడ్క నుల్లాసమెసఁగ నే నున్నవేళ
నచటికి వేటకాఁ డరుగుదెంచినఁజూచి బెదరి మావారెల్లఁ జెదరుటయును
గొండికవాఁడనై కూడిపాఱెడునట్టి జవసత్త్వములు నాకుఁజాలకున్న
ముట్టఁబఱతెంచి ననుగూడముట్టిపట్టి । బెట్టిదంబుగ నాకేలు చుట్టికట్టి
పట్టికృపపుట్టె చంపకవాఁడు నన్నుఁ । జూచి తను నేలు భూపాలసుతునకిచ్చె

ఉ. ఇచ్చిన నన్నుఁబుచ్చుకొని యెంతయు వేడుక లుల్లసిల్ల నా
కిచ్చగు మేపు నీరు ప్రియమేర్పడఁ గట్టడచేసి గారవం
బచ్చుపడంగ నంటిపురమంగనలున్ బరివారముం గడు
న్మచ్చికఁ బుత్రభావమున మన్ననఁ బెంపఁగ వృద్ధిఁబొందితిన్ ౧౯౨

వ. ఇవ్విధంబునఁ బెద్దగాలంబుండి యొక్కనాఁ డక్కుమారుండు పవ్వళిం
చిన గృహంబున కనతిదూరంబునఁ గట్టెదుర నేను విశ్రమార్థినై శయనించి
యున్న సమయంబున నతినిబిడ నీలవలాహక స్ఫారాంధకార ప్రద్యోతమాన
విద్యుల్లతా వితానంబును వాలవిధూత వర్ష జలబిందు సందోహ విజృంభిత గర్జా
డంబరంబునునైన నిశాసమయంబు నాకుఁబరితోషంబుఁ జేయ నట్టిసంతోష
పారవశ్యంబునం గెలనుపరికింప నెఱుంగక మనుష్యభాషణంబుల నెలుంగెత్తి
యిట్లంటి ౧౯౩

గీ. చినుకుతోఁగూడికొని గాలి చెలఁగఁజూచి । దాటుగట్టుచు మృగములు దాటుచుండ
వెఱను మావారివెనుక నేఁ బఱచునట్టి । భాగ్యసంపద యెన్న డేర్పడునొ నాకు.

సీ. అనుచున్న సమయంబునందు నంతకమున్న యా దమనార్థమై యరుగుదెంచి
భూపాలసుతుఁడు సమీపస్థుఁడైయుండి పోలనవ్వాక్యంబు లాలకించి
దిక్కులు పరికించి యెక్కడ నెవ్వారు మెలఁగుచందముఁగమి తెలిసియప్పు
డీమృగంబునఁ బుట్టె నిట్టియుత్పాతంబు లోడల మహాభూతమిం డెఁబోలు
ననుచు భ్రమనొంది తా మూర్ఛ మునిఁగియుండ । నతనిజనకుండు తెలవాఱ నరుగుదెంచి
కారణంబేమియని పెద్దవారినడుగ । నందు దైవజ్ఞుఁ డిట్లనె నతనితోడ ౧౯౭

గీ. జంతుపరభాష దమలోన జరగుచుండుఁ । గాని మానుషభాషణ క్రమము వినము
కారణము దీనికేమైనఁ గలుగనోపుఁ । గలుగఁగా కేమి మీ కింక వలదు భయము

క. అని యతని దేహమెల్లను । జనకకరములను నిమిరి బహువిధంబుల సంత్రం
చినఁ బూర్వభంగి నృపసుతుఁ । డనయము బడలికలు తీఱ యరిగినపిదపన్

వ. అమ్మహీశ్వరుండు నన్నుఁజూచి చుఱుంజూచి తనకింకరుల కిట్లనియె ౧౯౮

క. అడవిజాతిజంతు విచ్చట । వెఱపింపు మనుండు వలదు విపినంబునకున్
దఱుముఁడని ముదలవెట్టిన । సరియుతోననుచరులు వెడల నడిచిరి నన్నున్ ౧౯౯

క. నాఁడట్లు వడిఁ జనమ్మెయి । నేఁడిట్లుర బాఱఁబడిలి నీచపువిధినె
వ్వాఁడైన గెలుపఁగలఁడే । పోఁడిమిగల నీలమార్గమున నేభంగిన్ ౨౦౦

వ. అని యిట్లు చిత్రాంగుండు పలుకునంత నచ్చట మిత్రవంపరం డాత్మగతంబున
లఘుపతన హిరణ్యకులరిగి రెడవయ్యె నక్కారణంబు దెలియునంతకు నేనెట్లు
గుండెయపట్టియుండ నేర్తునని యప్పుడు కదలి హిరణ్యకుండు చనినజాడం
దవయ కర్యోదకుం బోయిన హిరణ్యకుం డిట్లనియె ౨౦౧

గీ. మిత్రమందర నీవు మామీఁదిభక్తి । నిచటికేలం జుటది మాకుహితము గాదు
వేఁటకాఁ డిప్పు డేతెంచు వేళయయ్యె । వానికగపడకు పోవంగఁగలవు ౨౦౨

క. ఉదకంబులోన నైనన్ । గొదగొని పాఱంగఁగలవు కుంభినిమీఁదన్
గదలంగ నెంపడిగెడు । నదిగావున నీవువచ్చు టనుచితమెందున్ ౨౦౩

వ. అనుటయు మిత్రపుంపరుం డతనికిట్లనియె ౨౦౪

క. మలమంతుఁడు గుణవంతుఁడు । హితుఁడును నైనట్టి సఖున నెవ్వరుఁ బాయన్
ధృతినిలుపలేరు పాసియు । నతఁడొకచోఁ గాలపెండ కటకటం బొందన్ ౨౦౫

వ. అని మఱియును ౨౦౬

చ. సురుచిరనిర్మలాత్ముఁడగు మిత్త్రమునందును శీలవృత్తిచెం
పనుదగు సాధ్వియందును బ్రయాసమెఱింగిన పుత్త్రునందునున్
బురుషుఁడు దుఃఖమంతయును బోవఁగఁద్రోచి యచింతతో నిరం
తరసుఖసంగతిన్ మెఱయుఁ దా మనుచుండెడు నంతకాలమున్ ౨౦౭

వ అని పలుకుచున్న యవసరంబున ౨౦౮

క యమదూత వోలెనచటికి । సమదగతిన్ వేఁటకాఁడు చనుదేరంగాఁ
దెమలక హిరణ్యకుం డురిఁ । దుముురుగఁ దెగఁ గొఱికి బొక్క దూఱంబాఱెన్

క చిత్రాంగుఁడుఱికి పఱచెన్ । గ్రితతలఘుపతనుఁ డెగసె శీఘ్రగతిఁ జంచ
ద్వ్యాలస్థూలంగదలెడు। మాంద్యంబున బోయ మిత్రమందరుఁ గనియెన్ ౨౧౦

క కని దానిఁబట్టి త్రిటం । గొని యనువునఁ గట్టి వింటికొప్పునఁ దగిలిం
చి నిజమనోరథఫలంగం । బున కాల్రెఁదలరి వాఁడు బద్ధిందలఁ జెన్ ౨౧౧

క పంజకృక ఐనెన్నిగ మా। వ్వలఁ జిక్కెను దాసరయ్య వలపని జాలిం
దలరంగి నెల నేఁడే । కొండదియెకూఱియ్యెననుచుఁ గొనిపోవుతిడేన్ ౨౧౨

క మృగమును గాకము నెఱుకయుఁ । దెగపడి కచ్ఛపముపోక తేలపడిన నె
వ్వగలంబ గిలెడు వానిఁ। మొగతప్పక కార్య మెఱిఁగి మూషికమనియెన్ ౨౧౩

క వగి పథకరోగమూలము । వగ పునఁ గార్యంబుపచ్చువల నెఱుఁగం డె
ఱ్ఱుగ వగ పనర్థ మూలము। వగ పున శత్రుభయంబు వచ్చుఁ బోవ్చుక్ ౨౧౪

క కడతేనిదుఃఖవార్ధిం । గడ విడి దొల్లియును నేఁడుఁ గడతముగాఁ క
ప్పడు దైవమేల ముననన । జెడఁజూ మును దీని కలచింతంబొందన్ ౨౧౫

క తగుమిత్రుఁడు భాగ్యాఢ్యుఁ । డగువానంగాని దొరకఁ డాపదయైనన్
దిగవిడువక రక్షించును । సుగుణాధ్యుండు తమ్ముండు చుట్టంబైనన్ ౨౧౬

గీ తల్లియందును వనుగ ౖతండ్రియందు । గాలియందును సురిసోదరాలియందు
నెంతెసంతోగమును గను సంలకంటె। మేలిసౌఖ్యంబు నరునకుమిత్రునందు ౨౧౭

చ తమతిమ కర్మ బంధముఁ దె లస సుభక్ష్య జాలముల
క్రమమున మర్గకోటి కటుగాచ విపద్గతులెల్లఁ బెక్కుడ
న్గములపిగు డిలన్నలమంబడ యిప్పటి పుట్టుపంకుడై
వముప్రవకు మైన పగలంబనలోదు విపేకహీంసలిన ౨౧౮

గి కడఁగదేహాపాయంబుగాచియుండ ౖ।గడియుమాటమఁదాయాటగాచియుండుఁ
గలిముఁ వెడబాపతేలగాచియుండు । నస్థంబిది సంసారిమనుట నిజము

ఉ అఁ బ నా ముగమ్రతయుగ్యున వానిఁ బోటుగల్గు నా
పరంబు లేక యున్న నుపరాగ్ని శరముసేర్చు నాపడం
గూరిన వైయున్ దెటుచను దమలో నొకంపు గ్రనన్
జెరు సంధకోటి నరసంచినఁబోవి దేవుఁ ధారిఁన్ ౨౨౦

ఉ భీకర శాత్రవస్ఫురదభేద్య భయంబును దీవ్రదుఃఖమున్
వేకడ దేర్పఁ జాలుటకు నేర్చి ముదంబున కాలవాలమై
చేకొని గాచునాత్మసఖు సిద్ధము మిత్రసమాఖ్యరత్నమున్
శ్రీకర వర్గయుగ్మము సృజంచిన యున్నతి పుణ్యుఁ డెవ్వఁడో ౨౨౧

వ అని యిట్లు తన ప్రాణ సఖుండైన మిత్రమందరుండు దిగులుపడి పోవుటకుఁ బరితాపాంతఃకరణుండగుచు హిరణ్యకుండు చిత్రాంగ లఘుపతనుల నాలోకించి యిట్లనియె ౨౨౨

క పడినడవిగి డచి లుబ్ధుఁ । డెడదవ్వగఁ జనియె నెన నెంతటివారున్
విడిపింపలేరు మనసఖుఁ । దడయక దీనికిఁ బ్రచింత దలఁపఁగవలదే ౨౨౩

వ అనినఁ జిత్రాంగ లఘుపతను లాహిరణ్యకున కిట్లనిరి ౨౨౪

ఉ ముట్టిన యాపదన్ భయము మంది మనంబుఁ గలంపఁ గార్య సం
ఘట్టన గానలేక వెఱ్ఱ నిఁ దలంచుచు దుఃఖవార్ధిలోఁ
దొట్టుచుఁ బొక్కుచుండ మఱితోఁప పు మీఁదటి యుక్తులేమియున్
ఒట్టుమ వైననీ శరణు చొచ్చితి మయ్యది బుద్ధి చెప్పవే ౨౨౫

క పొడవును ఒక్క ఘనంబును । గడు వలమైనట్టి యొడలు గలిగియుఁ గలవే
జడబుద్ధి యయ్యె నెనియుఁ । బుడుకకుఁ గొఱగాగు వాని పుట్టు వదేలా ౨౨౬

క మాకందఱవు నశక్యం । బైకానంబడిన బుద్ధ నధికుఁడవగుటన్
నీ కంల ప్రియము చెప్పెద । మే కార్యము చేయువారి మెఱఁగింపుదయన్ ౨౨౭

వ అని ప్రార్థించిన హిరణ్యకుండు నాకంజేయ నవశ్యకర్తవ్యంబైన కార్యంబునకు మీరిం ప్రియంబు చెప్ప నేలయనిపలికి యొక్కింతలోచించి నిశ్చిత కార్యుండగుచుఁ జిత్రాంగి లఘుపతనులం జూచి మీరు వేఁటకానికిఁ దలకడచి పోవువారని యును బోయి చేయంగలయుపాయంబిద్దియనియును దానును నింతనంతఁ జని కూడముట్టి పట్టినపనితుదముట్టఁ జేయువాఁడననియునుం గఱపిపంచిన నయ్యిరు వురుం జని వ్యాధు బెట్టిపను ౨౨౮

చ మెఱసి యుహావనంబునను మేఘపదంబునఁ బాఱె వాయసం
బెఱుఁగకయుండఁ బ్లవముని ని ఁ చాటునఁ బోయెనమ్మృగం
బటమున నింతనంతఁగదియుచును వంచెను మూపికంబు నే
ర్తుఁయుగులంగ నయ్యెబువుఁ దంపు మెయిం గెలువండలంమచున్ ౨౨౯

క త్వరితముగ వేఁటకానికి । సరిగడచు మృగంబు వాయసంబును దూరం
బరుగుచున వాఁడు పోయెడు । తెరువున నొకమడువుదరి నతిస్థిరబుద్ధిన్ ౨౩౦

గీ లోఁతులేని నీటిలోను జిత్రాంగుండు। సాఁగఁబడుచుఁ గాళ్లఁజాచికొనుచుఁ
గన్నులమర మూసికనకుండఁ జచ్చిన। వాఁడుపోలెనుండె వాయసమును ౨౩౧

క తలయెత్తి చంచుపుటమునఁ। బలిమాలును బొడిచి తినెడి భావము దోఁపన్
దలకొనునంతటరెంటిన్। దలకొత్తెడు వేడ్క నెలుకు దవ్వులఁగాంచెన్ ౨౩౨

గీ కాంచిమేను వెంచి కడునాత్మహర్షించి। కమరయుక్తమైన కార్ముకంబు
వెడఁగుబుద్ధితోడఁ గడుదవ్వనుబెట్టి। యతఁడు మృగముఁజేరు నవసరమున

క కనుగలిగి యింలినంతం। జను దంచి హిరణ్యకుండు సంతసమెసఁగన్
దనమిత్రు మిత్రమందరు। తనుబంధంబపుడు గొఱికెఁ దత్క్షణ మాత్రన్ ౨౩౪

క విడివడి జలమధ్యమునకుఁ। గడువేగం గమఠమేగె గ్రక్కున బోకన్
బడెనెలుక వానిఁబొడగని। వడఁగాకము నెగసె మృగముఁ బాఱెన్ దవ్వులన్

గీ ఆసగొలిపి పోయె నక్క టనన్నుసే। చెనఁటి మృగమటంచు సిగ్గుపడుచుఁ
దిరిగి మాచెనపుడు త్రెంచుకపోయిన। కచ్ఛపంబులేని కార్ముకంబు ౨౩౬

క అందుకొని వెచ్చనూర్చుచు। మందరమున కూరకొట్లు మగిలుచునను మున్
మందప్రయాణమునఁ దన। సుందరియేమనునో యనుచు గ్రుక్కుచుఁ జనియెన్

వ ఇవ్విధంబున లుబ్ధకుండు విఫలమనోరథుండై కడుదూరంబు వోవుట నిరీక్షించి లఘుపతనుండు తోడిమువ్వురం గూర్చుకొని నిజనివాసంబునకుం జనుదెంచి పూర్వప్రకారంబున నన్యోన్యమిత్రభావంబునఁ జిరతర సౌఖ్యంబులం బ్రవర్తించిరనిన ౨౩౭

ఉ గండధనంజయాంక బలగర్వితవైరి మదాంధకార మా
ర్తాండ కుమారమన్మథ యధప్రకరామరభూజ వైభవా
ఖండల విద్యపల్కమలగంధగజేంద్ర విరోధి వాహినీ
మండల దావపావక నసుజ్జన రక్షణ దుష్టశిక్షణా ౨౩౯

వనమ మిన్నకులభార్గవ కుమారమకరాంకా। పన్నుతిమహోగ్రపటు సంగరజయాంకా
కిన్నరనరప్రకరగీత సిలకీర్తీ। పన్నగవరాభరణభక్తియుతమూర్తీ ౨౪౦

తోదక దానధనాధిప ధర్మపరాత్మా। మానసుయోధన మంత్రి విచారా
భానుతకీర్తి విభూషిత దేహా। భానుసమాన విభాసిత దేహా ౨౪౧

గద్య ఇది శ్రీమైత్రావరుణగోత్రపవిత్ర బ్రహ్మనామాత్యపుత్ర సుకవిజనవిధేయ
నారాయణ నామధేయప్రణీతంబైన పంచతంత్రంబను మహాకావ్యంబు
నందు సుహృల్లాభంబనునది ద్వితీయాశ్వాసము

పంచతంత్రము.

సంధివిగ్రహము

క. శ్రీపతిదృఢ పదయుగళ। స్థాపితహృత్కమల సకల జలనిధిమధ్య
ద్వీపయుత రత్నగర్భా। ప్రాపిత దక్షిణభుజాగ్ర బసవాధీశా ౧

వ. ఏకాగ్రచిత్తుండవై తత్కథాసుధారసంబు వీనులం గ్రోలనవధరింపుము సుదర్శన క్షితీశ్వరనందనులు విష్ణుశర్మకుం బ్రణమిల్లి యనఘా మీవలన మిత్రభేద సుహృల్లాభంబుల తెఱంగులు తేటపడ వింటి మటమీఁదఁ దృతీయంబగు సంధివిగ్రహంబెఱింగింపు మనిన నతండిట్లనియె ౨

చ. అలఘువిరోధి కార్యమునకై కడుమట్టితికంబు చేసినన్
వలవదునప్డు నమ్మిన నవశ్యము నెగ్గొనరించు నిశ్చయం
బొలసి దివాంధకోటి గుహనుండఁగ వాకటనింగలంబుఁ గా
కులు దగిలించి యన్నిటిని గుస్సితభంగి వధించెఁ జూడమా ౩

వ. అనినఁ దత్కథాక్రమంబెట్టిదని నృపకుమారు లడిగిన విష్ణుశర్మ యిట్లనియె ౪

ఉ. మెండగుశాఖలన్ ధరయు మిన్నును దిక్కులు నాక్రమించి మా
ర్తాండమరీచిజాలములఁ దార్కొన నీయని యాకుజొంపముల్
నిండి మహాండజంబులకు నిల్కడగా నొకకానలోన బ్ర
హ్మాండముముట్టి యొక్కవట మద్భుతమై పెనుపొందు నెంతయున్ ౫

గీ. అనుదినంబును దనచల్లఁదనముచేత। జలదమెభ్భంగి సకలజీవులను బ్రోచుఁ
దాను నాచందమున జంతుతతి భరించు। గారవము పెస్మగా నామహీరుహంబు ౬

ఉ. ఆమహనీయ భూరుహమునం దనిశంబు ననేకబాంధవ
స్తోమము దన్నుఁ గౌతుకముతోఁ గొలువంగను మేఘవర్ణుఁడన్
నామము దాల్చి ప్రాభవమునం బెనుపొంది వసించు వాయస
స్వామి విపక్షపక్షిగల సంహరణ ప్రవణాంతరంగుఁడై ౭

వ. ఇట్లు వాయసనివాసంబైన న వ్వటమహీరుహంబున కనతిదూరంబున ౮

ఉ. వేఱొకవంకఁ గొండగుహ వేశ్మముగాఁగ నులూకభర్త ద
ర్పితనయట్టి మంత్రులగమిం గలవాఁ డుపమర్దనాఖ్యుఁ డా

యీయాజమునందు రేయి దమయిచ్చల మేసి దివంబు లాగుహాన్
దూరీవసించుచుండి యొకదుష్కృతి యూర్ధ్వకు నింపు పెంపఁగన్ ౯

వ. అతం డొక్కనాఁట నిశాసమయంబునఁ దనకుంగల మంత్రులం బిలిచి వారలతో నిట్లనియె ౧౦

క. మహిఁ గాపులను మనుజులు। సహజంబగు వైరమగుటఁ జంపఁగఁదగు నా
గ్రహబాధక మెవ్వఁడు నాకం। బహరింతు నశాంధపృష్ఠిఁ బఁగెడువానిన్

క. మీరును మీమీ ననలఁ। ద్రమగాఁ గు ర్చుకొనుచుఁ దోడ్తొండనినన్
వారట్లనయి ఘూకము। లా రాత్రి నడచుచుండి యన్నియుఁ దమలోన్ ౧౨

లయగ్రాహి

రండు పదండు వడిలం డొకఁడునుండక నియొండొరులఁ జిరుమను మందుకొని దిక్కుల్
నిండుకొని ఘూకములఖండగతిఁ గు డుహా ని దండధరకంకరులతండములు మాడ్కిన్
జండతర తీక్ష్ణఘన తుండహతిఁ గాకముల పిండుపయి గిట్టకడిఖండలుగఁ బోఁదన్
గొండికలు పెట్టనవమండనవియున్ని యును ఖండనపునేలఁ బడియుండవలెనంచున్

క. చెలఁగుచును దివాభీతం। బులు వడినిబ్బంగి నడవఁ బోడగని విభుఁడ
బ్బలములతో నీరితని। వలనగఁగడఁగియున నుండవలయుం జండీ ౧౪

సీ. అనుచు నయ్యుపమర్దుఁ డర్ధరాత్రిపువేళఁ గదలుచుఁ గలయులూకములఁ గూర్చి
కొని మంత్రులును దాన గొదగొని పఱతెంచి యరికట్టుకొని మట్టిలిరుగువాఁ
గావలి పదిలంబుగా నసంఖ్యల నిల్పి తాను గొన్నింటితో లోను జొచ్చి
యధకనిద్రాసక్తనంది మేనెఱుఁగక కాకంబు లున్నట్టి కడ వెతికి
యుత్తికి కొన్నిటి కంఠములు సతికవచి। యేచ కొన్నిటి వక్షంబు లూచివైచి
కదిసి కొన్నిటి పార్శ్వముల్ చదిపివైచి। గ్రుచ్చి కొన్నిటి కడుపులు గ్రచ్చివైచి

వ. మఱియు ననేకప్రకారంబుల నయ్యులూకంబులు కాకంబులకు మహాప్రళయం బాపాదించి మున్నత్యంతకోలాహలబహుళం బైనవటగర్భంబు నిశ్శబ్దం బై యున్నం గనుంగొని పగర నవశేషంబుగా సంహరించితిమని సంతసిల్లి తమయంత వట్టునుం గూడుకొని యులూకంబులు నిజనివాసంబునకుం జనియెఁ దదనంతరంబ

గీ. అట్టియుత్పాతకాలంబునందు మేఘ। వర్ణుఁ డొకతోట్టఁ దనమేఁపువైచి యుండఁ
దల్లవాటంగ నాత్రియు తెల్లఁబడుట। కాత్మఁ దలపోసి చింతించునవసరమున

క. అతనికిఁ గులక్రమాగత। మఱియుతులగు మంత్రివరులు మాన్యులు గల ర
ద్భుతచరితు లేవురప్పటి। గలకిం ప్రాణములతోడఁ గడచినవారల్ ౧౫